

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 25, మే, 2023 16 పేజీలు


## జర్నలిస్టుల ఇంటి స్థలాలను త్వరలో అందజేస్తా



16లో.. మంత్రి సత్యవతిరాథోడ్

# రియల్ దందా



ప్రభుత్వ భూమిపై కన్నేసిన రియలెస్టేట్ వ్యాపారులు

నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు

ప్రభాతవార్త ప్రతినిధి,మహబూబాబాద్

ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులే రియలెస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై వందలాది ఎకరాల భూమిని అమ్మకాలు చేస్తున్న వైనమిది. మానుకోట పట్టణంలో కలెక్టర్ కార్యాలయం వెనుక బాగంలో 255 సర్వే నెంబర్‌లో 225 ఎకరాలు ఉంది.

2 లో..






## రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా చూడాలి



16లో..













# రియల్ దందా!

(మొదటి పేజీ తరువాయి..)

ఇందులో కొందరు అసైన్‌మెంట్‌తో అమ్ముకున్నారు. కాగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల చూపు ఖరీదైన ఈ భూమిపై పడింది. వెనువెంటనే అధికారులతో కుమ్మక్కై ఇదే భూమిని వేరే సర్వేనెంబర్‌ల పేరుతో రిజిస్ట్రేషన్‌చేయడం కొనసాగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండటంలో ఆంతర్యం అర్థం చేసుకోవచ్చు. కొందరు బాజాప్తుగా ఈ భూమిలోనే ఖనిలు బాదటం, హద్దులతోపాటు పిల్లర్స్‌తో నిర్మాణం చేసుకోవడం, రోడ్లు పోయడం జరిగినా ఏనాడూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదు. కాగా జానెడు జాగలేని నిరుపేదలు నిలువ నీడకోసం ఈ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేయగానే వెంటనే అధికారులకు ఇది ప్రభుత్వ భూమి అని గుర్తుకు వచ్చింది. ఇదే భూమి గత రెండు సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమ్మకాలు చేసిన సమయంలో ఇది ప్రభుత్వ భూమి అని గుర్తుకు రాలేదా. అంటే అది నిజమే అవుతుంది.

గత మూడు నెలలుగా మహబూబాబాద్ పట్టణంలోని పేదలతోపాటు ఇతర మండలాల్లోని పేదలు గుడిసెలు వేసుకొని ఉండగా పోలీసులు, అధికారులు మూకుమ్మడిగా దాడులు చేయడం, అరెస్ట్‌లు చేయడం కొనసాగిస్తున్నారు. పేదలు వేసుకున్న గుడిసెలను తొలగిస్తున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు ఇదే భూమిలో రోడ్లు పోసి హద్దులు పెట్టుకొని పిల్లర్స్‌తో నిర్మాణాలు చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని నిరుపేదలు అధికారులను నిలదీశారు. ఒక వైపు ప్రభుత్వం 58జీవో ప్రకారం నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని ఒకవైపు చెబుతూనే ఉంది. ఈ గుడిసెలు వేసిన వారికి ఇదే ప్రభుత్వం అదే జీవోను అమలు చేసి ఇళ్ల పట్టాలు ఇవ్వచ్చు. ఈ భూమి ప్రైవేటు భూమి కాదు. ప్రభుత్వ భూమే. ప్రభుత్వమే గతంలో డబుల్‌బెడ్‌రూంలు నిర్మించి ఇస్తామని చెప్పిన విషయం విధితమే. ప్రభుత్వమే ఆ పనిని చేయకపోగా బలహీన వర్గాల ప్రజలు గుడిసెలు వేసుకుంటే మాత్రం దౌర్జన్యంగా తొలగించడం, అక్రమ కేసులు పెట్టడం కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాస్తవ పరిస్థితిని పరిశీలించి గుడిసెలు వేసుకున్న వారిలో అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి అదే స్థలంలో ప్రభుత్వం ఇచ్చే 3లక్షలైనా లేదంటే డబుల్‌బెడ్‌రూం ఇళ్లు అయినా కట్టించి ఇవ్వాల్సిన అవసరం ఉంది.





## టాస్క్‌ఫోర్స్ అదుపులో ఫర్టిలైజర్ వ్యాపారి..!

చెన్నారావుపేట, మే24, ప్రభాతవార్త

కర్నూలు జిల్లా ఆదోని నుండి అనుమతి లేని పత్తి విత్తనాలు తెచ్చి ఎలాంటి రశీదులు లేకుండా రైతులకు పత్తివిత్తనాలు అమ్ముతున్న ఓ వ్యాపారికి చెందిన షాపులో టాస్క్‌ఫోర్స్ అధికారులు బుధవారం సోదాలు నిర్వహించినట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చెన్నారావుపేట మండలం పత్తినాయక్‌తండా పరిధిలో బూరుకుంట తండాకు చెందిన ఓ వ్యక్తి జల్లి గ్రామంలో తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎరువులు, పరుగుల మందులు అమ్ముతుంటాడు. కాగా రైతుల అమాయకత్వాన్ని ఆసరగా చేసుకున్న ఈ వ్యక్తి కర్నూలు జిల్లా ఆదోని నుండి కేసరి-99, సుగ్రీవ -11 అనే పత్తి విత్తనాల పాకెట్‌లు తెచ్చి ఒక పాకెట్‌కి రూ.800చొప్పున రైతులకు ఎలాంటి రశీదులు లేకుండా అమ్ముతున్నాడు. శంకరం తండా, సమీప గ్రామాల్లో దాదాపు 600 నుండి 700పాకెట్‌ల వరకు రైతులకు అమ్మినట్లు సమాచారం. వర్షాకాలం ప్రారంభం కాకముందే రైతులను మోసగిస్తూ ఇలాంటి అనుమతిలేని విత్తనాలను కట్టబెట్టడం వలన రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఒకవేళ నకిలీ విత్తనాలు అని తెలిసినా రైతులు అడిగేందుకు వీలులేకుండా రశీదులు కూడా లేవు. కాగా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం వ్యాపారానికి చెందిన షాపులో సోదాలు నిర్వహించి కొన్ని పత్తివిత్తనాల పాకెట్‌లు సీజ్‌చేసి అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.

## జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన ఎస్పీ





కొత్తగూడెం క్రైం, మే 24 - ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ వినీత్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలోని పోలీసు అధికారులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు... జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు జరగబోయే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా ఇప్పటి వరకు జిల్లా పోలీస్ శాఖ సాధించిన విజయాలను, ఏర్పాటు చేసిన కార్యక్రమాల గురించి ప్రజలు తెలిసే విధంగా ఒక ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు సూచించారు. దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను గురించి నేరాలను అదుపు చేయడానికి అవలంభిస్తున్న విధి విధానాలను చాటి చెప్పే విధంగా ప్రతీ ఒకనకరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండిగ్ కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిసూనత ఉండాలని తెలిపారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విధుల పట్ల నిబద్ధతతో, నిష్పక్షపాతంగా వ్యవహరిసూనత నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసూనత బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా పనిచేయాలని కోరారు. అనంతరం వర్టికల్స్ వారీగా విధుల్లో ప్రతిభ కనపర్చిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రాణాళికాబద్ధంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



మణుగూరు, ప్రభాతవార్త, మే 24ః

ప్రణాళికబద్ధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని రైస్ మిల్లులు వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం ధాన్యం కొనుగోలుపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రటరియేట్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్‌లో మణుగూరు తహసీల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం వపరీతంగా పెరిగిందని, ధాన్యం దిగుబడి బాగా పెరిగిందని, రైతుల వద్ద నుండిచివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో జిల్లా కలెక్టర్, అధికారులు తీసుకున్న చర్యల కారణంగా గత సంవత్సరం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని, అయినప్పటికీ క్షేత్ర స్థాయిలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత సంవత్సరం 4.5 లక్షల మంది రైతులు నుండి 28 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం మే 23 నాటికి 6.4 లక్షల రైతుల నుండి 38లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, గత సంవత్సరం కంటే అధికంగా 450 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని మంత్రి తెలిపారు. జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్టపోవద్దనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాలో రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడికి స్థలం సమస్య ఉందని, దీని వల్ల లారీల మువెంట్, మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి ఆలస్యం అవుదుందని, దీనిని నివారించేందుకు ప్రత్యా మ్నాయ చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొ న్నారు. రైతుల వద్ద నుండి ధాన్యం కోనుగోలు వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని తాత్కాలికంగా ఇంటర్మీడియట్ గోడౌన్లలో భద్రప ర్చాలని చెప్పారు. ధాన్యం భద్రపరిచేందుకు జిల్లా ఇంటర్మీడియట్ గోడౌన్లను గుర్తించాలని మంత్రి ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద లోడింగ్, అన్లోడింగ్ సమస్య రాకుండా అధిక సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని, జిల్లాల వారీగా అవసరమైతే లారీల సంఖ్యను పెంచాలని రైతుల వద్ద చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అధనపు కలెక్టర్ , పౌర సరఫరాలు, సహకార శాఖ , డీఆర్‌డీవో, జీసీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 22వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని , ఇంకా 25 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. రైస్ మిల్లులు వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా కేటాయించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్స్ జాప్యం చేయకుండా దిగుమతి చేయాలన్నారు. మిల్లుల్లో స్టాకు ఉందన్న సాకుతో జాప్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. దిగుమతిపై పర్యవేక్షణ చేయాలని అదేవిధంగా ప్రతి రోజు ఎలాంటి అవాంతరాలు లేకుండా కొనుగోలు ప్రక్రియ జరిగే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్, సహాయ అధికారి వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, జీసీసీ డీయం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైలుకిందపడి యువకుడి ఆత్మహత్య

**రఘునాథపల్లి, మే24 ప్రభాతవార్త :**
మండలంలోని కోమల్ల-గోవర్ధనగిరి గ్రామాల మధ్య యువకుడు రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం ఉదయం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని బానాజీపేట గ్రామానికిచెందిన దొంతు సత్యనారాయణ-సావిత్రి దంపతుల కుమారుడు శ్రీనివాస్(25) రెండేళ్ల క్రితం నుంచి రఘునాథపల్లి మండలకేంద్రంలో బైక్ మెకానిక్ షాపు నిర్వహిస్తు జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో రోజువారి మాదిరిగానే మంగళవారం ఇంటినుంచి వెళ్లిన శ్రీనివాస్ రాత్రికూడా ఇంటికి రాలేదని ఓవైపు తల్లిదండ్రులు ఆందోళన చెందుతుండగా బుధవారం ఉదయం గుర్తుతెలియని రైలుకిందపడి శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికుల ద్వారా తెలుసుకుని సంఘటనవద్దకు చేరుకుని బోరుమని విలపించారు. మృతుడు శ్రీనివాస్ కుటుంబంలో ఎన్నడూ కూడా ఎలాంటి ఇబ్బంది లేదని మెకానిక్ షాపు నిర్వహిస్తూ బైక్ మెకానిక్‌గా కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడని



స్థానికులు తెలిపారు. కాగా, శ్రీనివాస్ ఒకరితో ప్రేమ వ్యవహారం నడిపి వారి మధ్య గతంలో మనస్పర్థల కారణంగా ప్రేమ విఫలమైనట్లు సమాచారం. ప్రేమ విఫలం కారణంగా శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న జీఆర్‌పీ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తంజనగామ జిల్లా ఆస్పత్రికి తరలించి కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# కూలీ పని కోసం వెళ్లి.. కానరాని లోకాలకు..

**రోడ్డు ప్రమాదంలో వార్డు సభ్యురాలి మృతి**
**తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు**
**చక్కతండాలో విశాదం**



ఉపేంద్ర



చరణ్



చందన

**గూడూరు, మే 24, ప్రభాతవార్త**
మక్కజొన్న కంకులు వలిచే యంత్రంపై కూలీ కోసం వెళ్లిన మహిళ రోడ్డు ప్రమాదంలో అదే యంత్రం కింద పడి మృతి చెందిన విశాద సంఘటన మండలంలోని చక్కతండాలో బుధవారం విశాదం నింపింది. కూలీ పనుల కోసం వెళ్లి కానరాని లోకాలకు వెళ్లిన ఆ తల్లి మృతితో ఆమె పిల్లలు తల్లిదండ్రులకు దూరమైన పరిస్థితి తండావాసులను కంటతడి పెట్టించింది. తండా వార్డు సభ్యురాలుగా ఉన్న ఆ వితంతు మహిళ బ్రతుకు దెరువు కోసం కూలీ పనులు చేసుకుంటూ పిల్లలను పోషి ంచుకు ంటున్న తరుణం లో చోటు చేసుకున్న ప్రమాద సంఘటనలో ఆమె కానరానిలోకాలకు వెళ్లింది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని చక్క తండాకు చెందిన అక్కడి మూడవ వార్డు సభ్యురాలిగా ఉన్న లకావతు ఉపేంద్ర (30) వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని చింతనెక్కొండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందింది. ఆరేళ్ల క్రితం ఆమె భర్త లాకావతు వాలు కూడా కంబాలపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆ తర్వాత తన ఇద్దరు పిల్లలు చరణ్, చందనలతో తండాలోనే ఉంటూ 2019లో జరిగిన పంచాయతి ఎన్నికల్లో మూడవ వార్డు సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైంది. బ్రతు కుదెరువు కోసం కూలీ పనులు చేసుకుంటూ పిల్లలను పోషించుకుంటున్న ఉపేంద్ర గత కొన్ని రోజులుగా మక్కజొన్న కంకులు వలిచే యంత్రంపై కూలీ పనికి వెళు తున్నది. ఇదే క్రమంలో బుధవారం ఉదయం కూడా తండాకు చెందిన తోటి కూలీలతో కలిసి వెళ్లిన ఉపేంద్ర చింత నెక్కొండ సమీపంలో (పర్వతగిరి పోలీస్‌స్టేషన్ పరిధి) మక్కలు వలిచే యంత్రంతో ఉన్న ట్రాలీ ప్రమాద వశాత్తు రోడ్డుపై బోల్తా కొట్టడంతో ఈమెతో పాటు మరికొందరు కూలీలు యంత్రం కింద ఇరుక్కు పోయారు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన ఉపేంద్ర అక్కడిక్కడే మృతి చెందినట్లు తండావాసులు తెలిపారు. ఈమెతో పాటు బానోతు కిషన్, బానోతు మంజుల, లాకవాత్ దేవీలు కూడా తీవ్రంగా గాయపడగా అందులో ఇద్దరిని హన్మకొండలోని ప్రైవేటు ఆసుపత్రిలో, ఒకరిని ఎంజిఎంలో చేర్చి చికిత్స చేయిస్తున్నట్లు తెలిపారు. ఆరేళ్ల క్రితం తండ్రి చనిపోగా ఇప్పుడు తల్లికూడా అదే రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడడంతో వారి పిల్లలు పిన్న వయసులోనే తల్లిదండ్రులకు దూరమయ్యారు. కొడుకు చరణ్ తండాలోనే ఉంటు చదువుకుంటుండగా కూతురు చందన మరో ఎడ బంగ్లా సమీపంలోని తండాలో తన అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్నట్లు తండావాసులు తెలి పారు. ప్రమాదసంఘటన తెలుసు కున్న వెంటనే తండా నుండి పలువురు హుటాహుటిన సంఘ టనా స్థలానికి చేరుకున్నారు. ఉపేంద్ర మృతదేహాన్ని ఎంజిఎంకు తరలించగా పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**నెల్లికుదురు, మే 24, ప్రభాతవార్త**



ప్రమాధవశాత్తు మంటలు అంటుకుని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని రావిరాల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన సంకినేని తిరుమల్‌రావు (70) తన స్వంత వ్యవసాయ క్షేత్రంలో మొక్కజొన్న చెత్తను కాలపెడ్తున్న క్రమంలో ప్రమాధవశాత్తు నిప్పు మంటలు అంటుకుని మృతిచెందినట్లు తెలిపారు.

## శతాధిక వృద్ధురాలు మృతి

**మరిపెడ, మే24, ప్రభాతవార్త**
మరిపెడ మండలంలోని తానంచెర్ల గ్రామానికి చెందిన పాశం గోపయ్య మాతృమూర్తి శతాధిక వృద్ధురాలు పాశం నర్సమ్మ(105) బుధవారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు తానంచెర్ల చేరుకొని నర్సమ్మ మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట ఒడిసిఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి జిల్లా బిఆర్ఎస్ నాయకులు రామడుగు అచ్యుతరావు, దామోదర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## రైటప్:మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

### ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధం

**మరిపెడ, మే24, ప్రభాతవార్త**



ప్రమాద వశాత్తు గడ్డివాములు దగ్ధమైన సంఘటన మరిపెడ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ శివారులోని ఉడుగుల మల్లయ్య అనే రైతు రెండు ఏకరాల వరిపొలంలో గడ్డిమోపులు నిల్వచేసి ఉన్నాయి. బుధవారం గుర్తుతెలియని వ్యక్తి నిప్పుపెట్టడంతో గడ్డి దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకొని మంటలను ఆర్పడం వలన పెనుప్రమాదం తప్పింది.

# నేరాలు-దారుణాలు



## కుక్కల దాడిలో ఏడుగురికి తీవ్ర గాయాలు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
మండలంలోని చల్వాయి గ్రామంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. బుధవారం చల్వాయి గ్రామానికి చెందిన సుశాంత్, సుజాత, పద్మ, నవలోక్, బుచ్చమ్మ, రాజ మల్లయ్య, రాజమ్మలపై బుధవారం ఉదయం కుక్కలు దాడి చేయడంతో ఏడుగురికి తీవ్ర గాయాలుఅయ్యాయి. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న 108 వాహనంలో గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా డాక్టర్ సుకుమార్ ప్రథమ చికిత్స నిర్విహించి మెరుగైన వైద్యం కోసం ములుగు ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, నివారణ చర్యలు చేపట్టాలని గ్రాసమ్తులు కోరుతున్నారు.

## పదవీ ప్రమాణ స్వీకారం చేసిన అశోక్ పటేల్

**-అశోక్ పటేల్‌కు అండగా ఉంటాం: కొంపల్లి శ్రీనివాసరెడ్డి**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన అశోక్ పటేల్ ప్రమాణ స్వీకరం కన్నుల పండుగగా బుధవారం ఘనంగా జరిగిందని గోవిందరావుపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ములుగు గట్టమ్మ ఆలయం దగ్గర నుండి జంగాలపల్లి వరకు వేలాది మందితో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలకు, కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు, అశోక్ పటేల్ అభిమానులకు, కాంగ్రెస్ పార్టీ అభిమానులకు, ప్రమాణ స్వీకారానికి వచ్చిన అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## బస్టాండ్ బోరును రిపేరు చేయించాలి

**ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి**

**ములుగు, మే 24, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపాన ఉన్న హ్యాండ్ బోరును వెంటనే రిపేరు చేయించాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి అధికారులను కోరారు. ములుగు బస్టాండ్ వద్ద చెడిపోయిన బోరును ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ వద్ద ఉన్న చిరు వ్యాపారులు, టాటా ఏసీ మ్యాజిక్ డ్రైవర్లు, బస్టాండ్‌కి వచ్చే ప్రయాణీకులు ఎండాకాలం దృష్ట్యా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. బోరును పరిశీలించిన వారిలో గుట్టమీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండెమీది వెంకటేశ్వర్లు, కల్వల సంజీవ, రమేష్, కనకం దేవదాసు, దండు శంకర్ తదితరులు ఉన్నారు.



కాటారం వార్త

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం కుప్పలు

**-పంట అమ్మేందుకు తప్పని తిప్పలు**

**-అధికారుల మాటలు నీటి మూటలేనా..?**

మల్హర్‌రావు, మే 24, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట పండిస్తే కొనుగోలు చేసే దిక్కులేదని మండలంలోని అడ్వాలపల్లి గ్రామానికి చెందిన రైతులు గాదం నర్సయ్య, ఇప్ప కృష్ణాకర్, అజ్మీర సంతోష్, ఇప్ప రవీందర్‌తో పాటు పలువురు రైతులు బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ..వరికోత కోసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర లభిస్తుందని ఆశపడి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోస్తే రెండు నెలలు గడుస్తున్నా ధాన్యాన్ని కొనుగోలు చేసే నాథుడు లేదని వాపోయారు. కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు గాలి, దుమారం, వాన, పశువుల కావాలి ఉండలేక రాత్రింభవళ్లు మండుటెండలో నెలల



తరబడి మగ్గుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి కొనుగోలు కేంద్రాల్లో మగ్గుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం తడిసిన పేరుతో, తేమ పేరుతో, గన్నీ బ్యాగుల కొరత పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు కొనుగోలు చేసిన ధాన్యం ఐదు రోజులు గడుస్తున్నా లారీల కొరతతో మిల్లులకు తరలించడంలో జాప్యం జరుగుతుందని తెలిపారు. జరుగుతున్న వాతావరణ మార్పుల వల్ల ఎప్పుడు వర్షం పడుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అధికారులు చేస్తున్న ప్రకటనలు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అధికారుల ఆదేశాలు నీటిమూటలుగా మారాయని పలువురు రైతులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లు చేసి తమను ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రాణాళికాబద్ధంగా పూర్తి చేయాలి

**-రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి**

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

మణుగూరు, ప్రభాతవార్త, మే 24:

ప్రణాళికబద్ధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని రైస్ మిల్లులు వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం ధాన్యం కొనుగోలుపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రటరియేట్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్‌లో మణుగూరు తహసీల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మం త్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం పవరీతంగా పెరిగిందని, ధాన్యం దిగుబడి బాగా పెరిగిందని, రైతుల వద్ద నుండిచివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో జిల్లా కలెక్టర్, అధికారులు తీసుకున్న చర్యల కారణంగా గత సంవత్సరం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని, అయినప్పటికీ క్షేత్ర స్థాయిలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత సంవత్సరం 4.5 లక్షల మంది రైతులు నుండి 28 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం మే 23 నాటికి 6.4 లక్షల రైతుల నుండి 38లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, గత సంవత్సరం కంటే అధికంగా 450 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని మంత్రి తెలిపారు. జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్టపోవద్దనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాలో రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడికి స్థలం సమస్య ఉందని, దీని వల్ల లారీల మూమెంట్, మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి ఆలస్యం అవుతుందని, దీనిని నివారించేందుకు ప్రత్యా మ్నాయ చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొ న్నారు. రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని తాత్కాలికంగా ఇంటర్మీడియట్ గోడౌన్లలో భద్రప రచాలని చెప్పారు. ధాన్యం భద్రపరిచేందుకు జిల్లా ఇంటర్మీడియట్ గోడౌన్లను గుర్తించాలని మంత్రి ఆదేశించారు.

రైస్ మిల్లుల వద్ద లోడింగ్, అన్లోడింగ్ సమస్య రాకుండా అధిక సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని, జిల్లాల వారీగా అవసరమైతే లారీల సంఖ్యను పెంచాలని రైతుల వద్ద చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ , పౌర సరఫరాలు, సహకార శాఖ , డీఆర్‌డీవో, జీసీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 22వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొను గోలు చేశామని , ఇంకా 25 వేల మెట్రిక్ టన్ను ల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. రైస్ మిల్లులు వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా కేటాయి ంచిన ధాన్యాన్ని రైస్ మిల్లర్స్ జాప్యం చేయకు ండా దిగుమతి చేయాలన్నారు. మిల్లుల్లో స్టాకు ఉండన్న సాకుతో జాప్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. దిగుమతిపై పర్యవేక్షణ చేయాలని అదేవిధంగా ప్రతి రోజు ఎలాంటి అవాంతరాలు లేకుండా కొనుగోలు ప్రక్రి య జరిగే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్, సహాయ అధికారి వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, జీసీసీ డీయం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన ఎస్పీ

కొత్తగూడెం క్రైం, మే 24 – ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ వినీత్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలోని పోలీసు అధికారులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు జరగబోయే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా ఇప్పటి వరకు జిల్లా పోలీస్ శాఖ సాధించిన విజయాలను, ఏర్పాటు చేసిన కార్యక్రమాల గురించి ప్రజలు తెలిసే విధంగా ఒక ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు సూచించారు. దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను గురించి నేరాలను అదుపు చేయడానికి అవలంభిస్తున్న విధి విధానాలను వాటి చెప్పే విధంగా ప్రతీ ఒకనకరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండిగ్ కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిసూనత ఉండాలని తెలిపారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విధుల పట్ల నిబద్ధతతో, నిష్పక్షపాతంగా వ్యవహరిసూనత నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసూనత బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా పనిచేయాలని కోరారు. అనంతరం వర్టికల్స్ వారీగా విధుల్లో ప్రతిభ కనపర్చిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిమ్మగూడెంలో వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు



మహాముత్తారం, మే 24, ప్రభాతవార్త

మండలంలోని నిమ్మగూడెంలో రహదారి వెంబడి వచ్చిపోయే వాహనాలను పోలీసులు ఎస్ఐ సుధాకర్ దాసరి ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. రోడ్లవెంబడి వచ్చిన వాహనాలను నిలువరించి వాహన పత్రాలను వారి వివరాలను సేకరించారు. అనుమానితుల వద్ద నుండి పూర్తి వివరాలను సేకరించి వారి నుండి పూర్తిస్థాయి సమాచారంను సేకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..నిషేధిత మావోయిస్టులకు ఎవరూ కూడా సహకరించ వద్దని, సహకరిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే మండలంలోని ప్రతి గ్రామంలో అనువణువు క్షుణ్ణంగా జల్లెడ పట్టడం జరుగుతుందని, ప్రతి విషయంలో నిఘాను తీవ్రతరం చేయడం జరిగిందని ఎస్ఐ సుధాకర్ తెలిపారు. అలాగే యువత మావోయిస్టుల భావజ్వాలాలకు ఆకర్షితులై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. వేసవి కాలం నేపథ్యంలో ప్రజలు ఎండల భారి నుండి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈతనిఖీల్లో సివిల్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.

## దుకాణ సముదాయాల నిర్మాణం కోసం భూమి పూజ

మల్హర్‌రావు, మే 24, ప్రభాతవార్త

మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో నూతన దుకాణ సముదాయ నిర్మాణం కోసం బుధవారం సర్పంచ్ గోనె పద్మ, మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస రావు భూమి పూజ నిర్వహించారు. దుకాణాలు ఏర్పాటు చేయడంతో పంచాయతీకి అదనంగా ఆదాయం సమకూరుతుందని, దీంతో గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటీసీ అవిర్నేని ప్రకాష్



రావు, ఫాక్స్ డైరెక్టర్ సుంకు రాము, వార్డు సభ్యులు మేకల రాజయ్య, లింగన్నపేట శ్రీధర్, గడ్డం కొమురయ్య, వేల్పుల రవి, కోట లింగయ్య, మానేవల్లి లక్ష్మయ్య, బొమ్మకంటి మధు, అవిర్నేని పురుషోత్తం రావు, పంచాయతీ కార్యదర్శి రాజు, కారోబార్ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి నుంచి చెల్లింపులు పూర్తిచేయాలి

**జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్**



**ఖమ్మం, మే 24, ప్రభాతవార్త:** ప్రభుత్వ స్థలాల్లో నివాసం, వ్యాపార నిర్మాణాలు చేపట్టి రెగ్యులరైజ్ నిమిత్తం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారి నుండి వెంటనే చెల్లింపులు చేసే విధంగా అవగాహన కల్పించి చెల్లింపులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ సంబంధిత తహసీల్దార్లు, ఆర్‌డీఓలను ఆదేశించారు. బుధవారం ఐడిఓసీ లోని వీడియో కాన్ఫిరెన్స్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉత్తర్వు నెం. 59 కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, డబుల్ బెడ్‌రూం ఇళ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జీవో 59 కింద దరఖాస్తు చేసుకొని పెండింగ్ చెల్లింపులపై సంబంధిత తహసీల్దార్లు క్షేత్ర స్థాయి సందర్శన చేయాలని డిమాండ్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్న వారికి ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమబద్ధీకరణ చేసుకునేలా చూడాలని దీంతో సర్వ హక్కులు వస్తాయనే విషయాన్ని తెలియజేయాలన్నారు. నిర్మాణాలకు తదితర అవసరాలకు బ్యాంకర్లు రుణాలు అందజేస్తారనే విషయాన్ని తెలిపాలన్నారు. డిమాండ్ చెల్లించకుండా అనధికారికంగా ప్రభుత్వ స్థలాల్లో ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందనే విషయాన్ని తెలియజేయాలన్నారు. పూర్తి స్థాయిలో చెల్లింపులు చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర అవతర దినోత్సవం రోజున పట్టాలు ప ంపిణీ చే యడం జరుగుతుందని తెలిపారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పెండింగ్ దరఖాస్తులు పరిశీలించిన వెంటనే జాబితాను పంపాలన్నారు. జీపీ సెక్రటరీల ద్వారా వివాహ ధృవీకరణ పత్రాలను వెంటనే జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణ దశలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరిగేలా చూడాలన్నారు. గ్రామాలలో మిగిలిని ఉన్న నివాసయోగ్యమైన ప్రభుత్వ భూములను గుర్తించి అర్హులైన నిరుపేదలకు పట్టాల జారీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శిరీష, ఖమ్మం ఆర్డీఓ రవీంద్రనాథ్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి. శ్రీనివాసులు, కెలక్టర్ పర్యవేక్షకులు సత్యనారాయణ, డిటి రంజిత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పబ్లిక్ టాయిలెట్స్ వసతులు సరిగ్గా ఉండేలా చూసుకోవాలి

**-మున్సిపల్ కమీషనర్**

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :** మున్సిపల్ కమిషనర్ శానిటేషన్, ఇంజనీరింగ్ విజిట్‌లో భాగంగా 23వ డివిజన్‌లో నిర్మిస్తున్నటువంటి పార్కుని బుధవారం మున్సిపల్ కమిషనర్ సందర్శించారు. అక్కడ పార్క్ మోడిఫికేషన్ గురించి కాంట్రాక్టర్‌కి, అధికారులకు వివరించారు. పార్క్‌ని త్వరగా పూర్తి చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఇంద్రానగర్‌లోని పబ్లిక్ టాయిలెట్, మమతా రోడ్‌లోని పబ్లిక్ టాయిలెట్, ఖానాపురంలో పబ్లిక్‌లో సందర్శించి అక్కడ వసతులను సరిగా ఉంచవలసిందిగా ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, సానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. ప్రతి టాయిలెట్ శుభ్రంగా ఉంచాలని, అందులో సోప్స్, హ్యాండ్ వాష్, మిర్రర్, లైటింగ్ అన్ని సౌకర్యాలు సానిటరీ ఇన్స్పెక్టర్ సందర్శించవలసిందిగా ఆదేశించారు. లేనియెడల వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ కమిషనర్‌ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, డిఫ్ ఈ నవ్యజ్యోతి, ఎస్ఐలు పాల్గొన్నారు.

## టిఎస్ఆర్‌జేసి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన

# విద్యార్థులను అభినందించిన అడిషనల్ కలెక్టర్



**ఖమ్మం విద్యా విభాగం, మే 24, ప్రభాతవార్త:** ఎస్ఎస్‌సి ఫలితాల్లో ఖమ్మం త్రివేణి విద్యార్థులు ఘన విజయం సాధించారు. 10 కి పది జీపీఏ సాధించిన విద్యార్థులు 11, 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులు 20మంది, 9.7 పైన సాధించిన విద్యార్థులు 36 మంది, 9.5 పైన సాధించిన విద్యార్థులు 50 మంది, 9.3 సాధించిన విద్యార్థులు 66 మంది, 9.2 సాధించిన విద్యార్థులు 79 మంది, 9. జీపీఏ సాధించిన విద్యార్థులు 93 మంది 100 శాతం ఉత్తీర్ణత సాధించిన త్రివేణి విద్యార్థులు మరొక సారి ఫలితాల్లో రికార్డు సృష్టించారు. తెలంగాణ వ్యాప్తంగా గురుకుల కళాశాల ప్రవేశ పరీక్షల్లో రాష్ట్ర స్థాయి మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మణిచంద్రసాయి, 128 మార్కులు, ప్రకాష్ 117 మార్కులు, శ్రావణ్ 106 మార్కులు వంద మార్కులకు పైగా ముగ్గురితోపాటు ఆరుగురు త్రివేణి విద్యార్థులు 90 మార్కులకు పైగా సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను ఖమ్మం అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ , ఖమ్మం డిఈఓ సోమశేఖర శర్మలు అభినందించారు. త్రివేణి విద్యా సంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్యా సంస్థల అధిపతి వెంకటేశ్వరరావు, సీఆర్‌టి మురళీకృష్ణ, ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్, అకాడమిక్ ఇంచార్జి ముస్తాఫా, ఐఐటి అకాడమిక్ ఇంచార్జి అశోక్, చార్లెస్, సందీప్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్‌లు విజయవంతం చేయాలి


**-ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

**భద్రాచలం ప్రభాతవార్త:** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ యొక్క కరపత్రాలను భద్రావల శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ గురించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ కాంపిటీషన్ యువత మేధాశక్తి పెంచుకునేందుకు చాలా చక్కని అవకాశమని, భద్రాద్రి కొత్తగూడెం 16-35 అర్హత కలిగిన జిల్లాలోని యువత యొక్క క్విజ్ కాంపిటీషన్‌లో పాల్గొనటానికి ముందుగా 7661899899కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా రిజిస్ట్రేషన్ వెబ్లింగ్‌తో కూడిన ఎస్ఎంఎస్ వస్తుందని, ఆ వెబ్ లింక్‌ను ఓపెన్ చేసి మీ వివరాలను పొందుపరిచిన తర్వాత మీకు ఒక హాల్ టికెట్ నెంబర్ ఇవ్వబడుతుందని, జూన్ 18వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మీరు ఏ టైంలో అయినా మీ హాల్టికెట్ నెంబర్ ద్వారా క్విజ్‌లో పాల్గొని 60 నిమిషాలలో 60 ప్రశ్నలకు జవాబులు తెలపడం ద్వారా ప్రతి నియోజకవర్గానికి మొదటి మూడు బహుమతులుగా మొదటి బహుమతి ల్యాప్‌టాప్, రెండవ బహుమతి స్మార్ట్ ఫోన్, మూడో బహుమతిగా ట్యాబ్లెట్, అంతేకాకుండా ప్రోత్సాహక్క బహుమతులుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 40 బహుమతులు ఇవ్వబడతాయని వివరించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మహిళ క్విజ్ టాపర్లకు ప్రత్యేక బహుమతి ఎలక్ట్రిక్ స్కూటర్‌ను బహుకరించడం జరుగుతుందని, కనుక జిల్లాలోని యావత్ యువత పార్టీలకు అతీతంగా ఈ క్విజ్ కాంపిటీషన్‌లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, సరేళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, బలబద్రి మనీ, ఉబ్బ వేణు, సతీష్, సాయి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# చర్ల, శబరి ఏరియా కార్యదర్శి అరుణ బతికే ఉంది

**-పోలీసు, ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాం**

**-సీపీఐ (మావోయిస్టు) చర్ల, శబరి ఏరియా కమిటీ**



**చర్ల, ప్రభాతవార్త :** చర్ల, శబరి ఏరియా కార్యదర్శి అరుణ అనారోగ్యంతో మరణించినట్లు పోలీసులు, ప్రభుత్వం చేసిన తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నామని, కామ్రేడ్ అరుణకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవు క్షేమంగా ఉందని సీపీఐ (మావోయిస్టు) చర్ల, శబరి ఏరియా కమిటీ బుధవారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. దోపిడి పాలక వర్గాలు 2024 నాటికి మావోయిస్టు పార్టీని నిర్మూలించాలనే బహుముఖ దాడులకు పాల్పడుతున్నారని, అంతేకాక పార్టీపై ప్రజలలో తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల నుండి పార్టీని దూరం చేయాలని అనేక కుట్రలు పన్నుతున్నారని, అందులో భాగంగా చర్ల-శబరి ఏరియా కార్యదర్శి అరుణ గత కొంతకాలం నుండి కిడ్నీ సమస్యతో బాధపడుతూ సరైన వైద్యం లేక మరణించినట్లు మీడియా తప్పుడు ప్రచారాన్ని ప్రజలందరూ నమ్మకండి అని, దోపిడి పాలకవర్గాలైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోరాడే ప్రజలను అధైర్య పర్చడానికి ప్రజల్లో భయాన్ని సృష్టించడానికి పన్నిన ఒక ఎత్తుగడ ఇదిని పేర్కొన్నారు. కామ్రేడ్ అరుణకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని, ఆరోగ్యంగా ఉంటూ విప్లవోద్యమంలో తన పాత్రను నిర్వహిస్తుందని, ప్రజలందరూ అధైర్య పడకండి. ఎస్పీ వినీత్ లాంటి పోలీసు అధికారులు దోపిడి ప్రభుత్వాల మోచేతి నీళ్లు తాగుతూ, వారు విసిరే ఎంగిలి మెతుకులకు ఆశపడి ప్రజలను, విప్లవ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేసి సరెండర్ చేస్తూ పార్టీపై, పార్టీ నాయకత్వంపై తప్పుడు ప్రచారం చేసినప్పటికి ప్రజలు నిజాన్ని గ్రహించాలని, ఎందుకంటే వారు వాస్తవంగా(ప్రత్యక్షంగా) పార్టీ చూస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర పాలకవర్గాలారా పోలీసు అధికారులారా పార్టీపై, పార్టీ నాయకత్వంపై మీరు సృష్టించే తప్పుడు ప్రచారాలు పోరాడే ప్రజలను ఆపలేమనే సత్యాన్ని గ్రహించాలని, ఇకనైనా తప్పుడు ప్రచారాలను మానుకోండి అని ఆ లేఖలో పేర్కొని ఉంది.

# రైతులను అరిగోస పెడుతున్న కేసిఆర్ సర్కారు

**- మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**- రైతుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కెసిఆర్ సర్కారు రాష్ట్రంలోని రైతన్నను అరిగోస పెడుతుందని మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ధాన్యాన్ని తూకం వేసిన వెంటనే రైతుకు రసీదు అందించాలని, రైతులు పండించిన పంటకు తరుగు పేరుతో చేస్తున్న దోపిడీని అరికట్టాలని, కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అవతవకలను నివారించాలని మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్‌బాబు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కోరుతూ పెద్దపల్లి కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణను మంగళవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా నడుచుకోకపోవడంతో రైతులకు ఈ దుస్థితి ఏర్పడుతుందని, అకాల వర్షాల వల్ల ఒకవైపు ధాన్యం తడిసి రైతులు నష్టపోతుంటే మిల్లర్ల ఆగడాలతో రైతులకు మరింత నష్టం చేకూరుతుందని అన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం



సరైంది కాదని అన్నారు. వెంటనే ధాన్యం మద్ధతు ధరపై కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సూర సమ్మయ్య, వైనాల రాజు, కటకం రవీందర్, సీలారపు మల్లయ్య, దాసరి గట్టయ్య, కో ఆప్షన్ సభ్యుల అబ్దుల్ రఫీక్, ముస్కం రవీందర్ రెడ్డి, అజీం ఖాన్, కాచే శశిభూషణ్, బొజ్జ సత్యనారాయణ తదితరులున్నారు.

# 2025 నాటికి టిబి రహిత జిల్లా సాధన లక్ష్యం

**- జిల్లా టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

2025 నాటికి పెద్దపల్లి జిల్లా టిబి రహిత జిల్లాగా తయారు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని జిల్లా టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం నిక్షయ్ నివాస్ సందర్భంగా పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆదేశాలతో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, హెల్త్ వెల్‌నెస్ సెంటర్లలో టిబి అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి వ్యాధి లక్షణాలు అయిన రెండు వారాలు మించి తెమడ, దగ్గు, రాత్రి పూట జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడంతో ఉన్న వారు సమీప ప్రభుత్వ దవాఖానాలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా వైద్యం, మందులు అందిస్తుందని, వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌టిబి డాక్టర్ ఎం.సంపత్, టిబి యూనిట్ పర్యవేక్షకులు దేవ తిరుపతి, సంపత్, ల్యాబ్ సిబ్బంది జీనత్, సహాద్రీ, సుజనుద్దీన్, టిబి సేథ్ వి.శ్రావణి, జయలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

## జీఎం కార్యలయంలో జనరల్ మేనేజర్ టి.వి.రావు పుట్టినరోజు వేడుకలు



రామగిరి-ప్రభాతవార్త

జీఎం ఆర్‌జిత్రి కార్యలయంలో పర్సనల్ విభాగము ఆద్వర్యంలో జనరల్ మేనేజర్ టి.వి.రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా జీఎం కు శాలువా, బొకేతో సన్మానించి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొని జీఎం కు శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుపేద యువతుల వివాహానికి పుస్తె మట్టెల అందజేత



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 37వ డివిజన్ చెందిన జూ జూ రి మహేశ్వరీ సాంబయ్య దంపతుల కుమార్తె సుచరిత, పెద్దంపేట గ్రామానికి చెందిన మాడుగుల శంకరమ్మ చంద్రయ్య దంపతుల కుమార్తె ప్రేక్ష వివాహాలకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు మంగళవారం స్వగృహంలో పుస్తె మట్టెలను ఎమ్మెల్యే తల్లిదండ్రులు కోరుకంటి లక్ష్మి మల్లయ్యల చేతుల మీదుగా అందజేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో పెద్దంపేట ఎంపిటిసి కొలిపాక శరణ్య మధూకర్, యూత్ కో ఆర్డినేటర్ దొమ్మేటి వాసు, ఫౌండేషన్ బాధ్యులు ఎడెల్లి శ్యాం, సిద్ధార్థ, జూల అన్వేష్ తదితరులున్నారు.

## ప్రమాదకరంగా మారిన రోడ్డు వెడల్పు పనులు

**- ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఏరియా ఆసుపత్రి నుంచి 5వ ఇంక్లయిన్ వరకు ఉన్న రోడ్డు గుంతల మయంగా మారి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నాయని, దాని వెంటనే వెడల్పు చేసి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ స్థానిక ఎమ్మెల్యేను నగర పాలక సంస్థ అధికారులను, ప్రజాప్రతినిధులను ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ రోడ్డు వెంట వెళ్లే వారికి అడుగడుగునా గుంతలు తప్ప ఇంకేమి కనిపించడం లేదని, ఈ గుంతలలో వాహనాలు నడపాలి అంటే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు ముఖ్యంగా ఎంతో మంది ప్రజలు, సింగరేణి కార్మికులు నిత్యం ప్రయాణించే ఈ రోడ్డు 10 సంవత్సరాలైనా అభివృద్ధికి నోచుకోకుండా ఉందని, పెద్ద గుంతలు ఏర్పడటంతో ఈరోడ్డు అత్యంత ప్రమాదకరంగా మారిందని ఆయన అన్నారు. ఈ సమస్య చాలా ఏళ్లుగా ఉన్న మున్సిపల్ కమీషనర్, మేయర్‌లు, అధికారులు ఏ మాత్రం రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆరోపించారు. ప్రజలు, వాహనదారులు ఈ రోడ్డు బాగు చేయాలని, సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్న ఒక్కరంటే ఒక్కరూ పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ గుంతలలో పడి చాలా మంది తమ కాళ్లు, చేతులు విరగొట్టుకున్న సంఘటనలు కోకొల్లలని ఆయన పేర్కొన్నారు. ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న రోడ్ల ప్యాచ్ వర్క్ పనులు మాత్రం చేయడం తప్ప, రోడ్డు వెడల్పున చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిద్ర మేలుకొని రోడ్డు బాగు చేసి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజలు, వాహనదారులు ప్రాణాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేవారు. లేకపోతే ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.




## బీరయ్య ఉత్సవాలలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



పెగడపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని దోమలకుంట గ్రామంలో జరుగుతున్న బీరయ్య ఉత్సవాలకు మాజీ మంత్రి, పట్టబద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ బుధవారం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నంచర్ల సర్పంచ్ గోలి మహేంధర్ రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఓరుగల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, డైరెక్టర్ తోట మల్లేశం, నాయకులు దేశెట్టి లక్ష్మీరాజం, చాట్ల ప్రశాంత్, వడ్లూరి ప్రవీణ్ కుమార్, బండారి సతీష్, నేరేళ్ల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## వేల్పు జాతరలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

గంగారం, మే 24, ప్రభాతవార్త

కొత్తగూడ, గంగారం మండలాల్లో మేడారం జాతరకు అనుబంధంగా ఉన్న వేల్పు జాతరలకు కూడా ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని తుడుందెబ్బ వర్కింగ్ ప్రసిడెంట్ మైపతి అరుణ్‌కుమార్, బిర్సాముండా రీసెర్చ సెంటర్ డైరెక్టర్ కాక నర్సింగరావులు డిమాండ్ చేసారు. గంగారం మండలంలోని మడగూడెం గ్రామంలో ఉన్న రాయిబండాని వంశం 5వ గొట్టు బాల కమారుని వేల్పు చుంచవారి జాతర పూర్వ చరిత్రపై క్షేత్ర పరిశోధన చేసారు. మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ న్యూఢిల్లీ, తెలంగాణ ట్రైబల్ కల్చర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ హైదరాబాద్, ఐటిడిఎ ద్వారా పంపిన డాక్యుమెంటరీ వర్క్‌లో భాగంగా గ్రామాన్ని సందర్శించినట్లు తెలిపారు. ఆదివాసీ వేల్పుల జాతర అతి పురాతనమైనదని, గొప్ప శాస్త్రీయ విధానాలను ఆదివాసీలు అవలంబించారని అన్నారు. ఆదివాసీలు అనాగరికులు కాదని, ఒకప్పుడు దేశాన్ని పరిపాలించిన గొప్ప రాజులని అన్నారు. సింధు నాగరికతో రాజ్యాలు కోల్పోయిన తర్వాత సింధులోయ ప్రాంతం నుండి గోదావరి లోయ వరకు మూడు వేల కిలోమీటర్లు వలస వచ్చి ఇక్కడ స్థిధర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తూ శాస్త్రీయ జీవనం గడుపుతున్న వారే ఆదివాసీలని అన్నారు. మేడారం అభివృద్ధి ప్రణాళికలో భాగంగా వేల్పుల జాతరలను కూడా పరిగణనలోకి తీసుకొని ప్రత్యేక నిధులు కేటాయించి గుళ్ల నిర్మించాలని కోరారు. ఈ క్షేత్ర పరిశోధనలో ఆదివాసీ ఉద్యమనేత చుంచ సారయ్య, చుంచ శ్రీను, రిసెర్చ్ సెంటర్ ఇంచార్జి కొమురం జ్యోతీశ్వర్‌రావు, కాక నవ్య, కాక శ్వేత, పాయం అక్షిత, పాయం నందిని పాల్గొన్నారు.



# ములుగు వార్త

## చిన్నారులను ఆశీర్వదించిన మెపా బృందం

**సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి**

**రాష్ట్ర కమిటీ సభ్యులు పులి దేవేందర్ ముదిరాజ్**

**గుండ చంద్రశేఖర్ ముదిరాజ్, రేగుల మొగిలి ముదిరాజ్**



**గణపురం, మే 24, ప్రభాతవార్త :**
భూపాలపల్లి మెపా సోషల్ మీడియా ఇంచార్జ్ జోడు రాణి-ప్రదీప్ కుమార్తెలు జోడు లాలిత్య, రిషిక ముదిరాజ్ ల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమానికి ముదిరాజ్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ (మెపా) బృందం బుధవారం హాజరై ఆశీర్వదించారు. ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి చిత్రపటం బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా మెపా రాష్ట్ర కమిటీ సభ్యులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు అందిరికి తెలియజేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కమిటీ సభ్యులు, ఫౌండర్ మెంబర్స్ గుండ చంద్రశేఖర్ ముదిరాజ్, రేగుల మొగిలి ముదిరాజ్, భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కౌటం రమేష్ ముదిరాజ్, సీనియర్ జర్నలిస్టు పెండ్యాల ఇందిరా దేవి, మెపా సభ్యులు సలేంద్రం ముదిరాజ్ తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతం



**ఏటూర్నాగారం,మే 24, ప్రభాతవార్త:**
స్థానిక సమాజిక వైద్యశాలలో ప్రతిమ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో 3 రోజుల పాటు నిర్వహించిన ఉచిత మెగా క్యాన్సర్ వైద్యశిబిరం విజయవంతమైందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. అప్పయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ప్రత్యేక వైద్యాధికారి డా. అవినాష్ ఆధ్వర్యంలో మొత్తం 549 మంది రోగులకు పరీక్షలు నిర్వహించడం జరగిందని, ఇందులో రొమ్ము క్యాన్సర్ పరిక్షలు 164 మందికి నిర్వహించినట్లు తెలిపారు. గర్భాశయ నిర్ధారణ పాప్ స్మియర్ పరిక్షలు 145 మందికి నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎఫ్ఎన్ఎసి సూది పరిక్షలు 63 మందికి నిర్వహించడం జరిగిందని, అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరిక్షులు 169 మందికి నిర్వహించడం జరిగిందన్నారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న 10 మంది రోగులను పరిశీలించి ప్రత్యేక సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కొత్తగా 11మందికి క్యాన్సర్ ఉన్నట్లుగా నిర్ధారణ జరిగిందని అన్నారు. మిగతా పరిక్షల కోసం పంపించామని తెలిపారు. మారుమూల గిరిజన గ్రామాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినందుకు ప్రతిమ ఇనిస్టిట్యూట్ వైద్యాధికారులను, సిబ్బందిని డిఎంఅండ్ హెచ్‌వో అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం తరుపున శాలువాలతో సన్మానించారు. ఈ మూడు రోజుల ఉచిత వైద్య శిబిరానికి సామాజిక వైద్యశాల సిబ్బంది అన్ని రకాల వసతులతో పాటు భోజనం సదుపాయాలు మరియు వారి సేవలలో సహకరించినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. అవినాష్, డా. సుమిత్ర, డా. నవ్య, డా. అజయ్ రత్నం, డా. సూర్య, డా. అంకిత్, టీమ్ మేనేజర్ షౌకత్ అలీ, అసిస్టెంట్ మేనేజర్ మహంద్వి, డా. భాగ్య, డా. సుమలత, డా. నాగదేవి శారద, వినోద్, రాము, డా. వెంకటేశ్వర్లు, డా. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయిలో రాణించాలి




**ఏటూర్నాగారం,మే 24, ప్రభాతవార్త:**
జిల్లా స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయిలో రాణించాలని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకుప్రాధాన్యతనివ్వాలని జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం అన్నారు. స్థానిక జెడ్పిఎస్ఎస్ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి సిఎం కప్ 2023 క్రీడల ముగింపు ఉత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, డీపీవో వెంకయ్య హాజరై వివిధ క్రీడలలో గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా స్థాయి క్రీడలలో విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని అన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మంత్రి చేతుల మీదుగా సర్టిపికెట్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి క్రీడలలో విజేతలుగా ఫుడ్ బాల్ బాలుర విభాగంలో ఏటూర్నాగారం జట్టు వితజేతలుగా నిలిచిందని, కబడ్డి బాలికల విభాగంలో వెంకటాపురం జట్టు, బాలుర విభాగంలో గోవిందరావుపేట, ఖో ..ఖో బాలికలు మరియు బాలుర విభాగంలో ఏటూర్నాగారం జట్టు, వాలీబాల్ బాలికల విభాగంలో ఏటూర్నాగారం జట్టు, బాలుర విభాగంలో గోవిందరావు జట్లు విజేతలుగా నిలిచారు. బాక్సింగ్, స్విమ్మింగ్ బాడ్మింటన్, రెజ్లింగ్, అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్ మొదలైన వాటిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడా కారులను రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులను, కోచ్‌లను డిపివో వెంకయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్‌వో పీవీఆర్ చారి, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపిడిఓ కుమార్, లావణ్య కుమారి, సర్పంచ్‌లు, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాత బకాయిల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్న బ్యాంకు అధికారులు



**ఏటూర్నాగారం,మే 24, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కుల లబ్ధిదారులను స్థానిక ఏటూర్నాగారం ఎస్‌బిఐ బ్యాంకు అధికారులు పాత బకాయిల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని బ్యాంకు కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు లు అన్నారు. ప్రభుత్వం పేదింటి ఆడపిల్లల పెండ్లికి సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టి వారికి తోడ్పాటునందిస్తుంటే బ్యాంకు అధికారుల తీరు మరో విధంగా ఉందని విమర్శించారు. ఎ న్నో అప్పులు చేసి ఆడపిల్లల పెళ్లిల్లు చేస్తూ ఆసరగా అవుతాయన్న కళ్యాణ లక్ష్మీ డబ్బులు బ్యాంకు అధికారులు పాత బకాయిలు పేరుతో జమ చేసుకోవడం సరికాదన్నారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకొని కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో

జిల్లా మైనార్టీ సీనియర్ నాయకులు ఖలీమ్ ఖాన్, ఆయూబ్‌ఖాన్, చెన్నూరి బాలరాజు, ఉప సర్పంచ్ కర్ల అరుణ, ఎంపిటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, వావిలాల నర్సింహారావు, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, కట్కూరి రాధిక, మండల అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, వావిలాల చిన్న యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనను తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు

**బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్**



**వెంకటాపూర్, మే 24, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రజలు నరేంద్ర మోడీ పాలనను కోరుకుంటున్నారని బిజెపి వెంకటాపూర్ మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అన్నారు. మండలంలోని కేశవాపూర్ గ్రామంలో బుధవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుటుంబం కోసం అవినీతి పాలనతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన సిఎం కేసిఆర్ పాలన మనకొద్దని ఆయన తెలిపారు. మాయమాటలతో రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసిన కేసిఆర్ మరోసారి ఎన్నికలు సమీపిస్తున్న వేళ హామీలు ఇవ్వడానికే పరిమితం అవుతున్నాడని అన్నారు. గతంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రజలకు తీరని అన్యాయం చేశారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యోగులు, నిరుద్యోగులు, నిరుపేదలు, రైతుల సమస్యలను పరిష్కరించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆయన ఆవేదన చెందారు. ఈ సమావేశంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు బెల్లంకొండ వినోద్, కేశవాపూర్ బూత్ లెవల్ అధ్యక్షులు పైడాకుల మల్లేశ్, పచ్చిమట్ల తిరుపతి, బీజేవైఎం ప్రభాన కార్యదర్శి అజ్మీర వంశీ, భౌసింగ్ పల్లె గ్రామ కమిటీ సభ్యులు అజ్మీర నవీన్, అజ్మీర రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ కూలీల పట్ల వివక్ష చూపుతున్న కేంద్రం


**గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్**



**ములుగు, మే 24, ప్రభాతవార్త :**
ఉపాధి హామీ కూలీల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. ములుగు మండలంలోని కొడిశల కుంటలో జరుగుతున్న ఈజీఎస్ పనులను ఆయన బుధవారం ఉదయం పరిశీలించి కూలీలతో మాట్లాడారు. చేసిన పనులకు సకాలంలో డబ్బులు చెల్లించడంలేదని, గత ఏడాది కూలీలకు గడ్డపార ఇచ్చేవారని, ఎండ నుండి ఉపశమనం పొందెందుకు టెంట్ వేసి మంచి నీళ్లు అందించేవారని తెలిపారు. ప్రస్తుతం ఇవేమి లేకుండా ఈజీఎస్ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన విమర్శించారు. కూలీలను ఇలాగే ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని, అవసరమైతే ఆందోళన చేసేందుకు వెనుకాడబోమని ఆయన తెలిపారు.

# నిర్లక్ష్యపు నీడలో లక్ష్మీపురం పంచాయతీ

### ఎండిపోతున్న పల్లె ప్రకృతి వనం
### హరితహారం మొక్కలు లేవు, రక్షణ కొరకు ట్రీ గార్డ్స్ లేవు
### క్రీడా ప్రాంగణంలో ముళ్లను తొలగించేదే లేదు





**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** రాష్ట్రంలో అడవులను పచ్చదనాన్ని అభివృద్ధి చేయడం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం పల్లె ప్రకృతి వనాలను లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే కానీ దీనికి విరుద్ధంగా మండలంలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనులపై పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు. లక్ష్మీపురం గ్రామపంచాయతీలో గల పల్లె ప్రకృతి వనం నీరు లేక ఎండిపోతుంది. ఈ పల్లె ప్రకృతి వనంను రూ.2,70,000 ఖర్చుచేసి ఏర్పాటు చేసారు. కానీ పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల పల్లె ప్రకృతి వనం ఎండిపోతుంది. ఇంకో నాలుగు రోజులు పోతే పల్లె ప్రకృతి వనం పూర్తిగా ఎండిపోయి బీడు మారే ప్రమాదం ఉంది. లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం మొక్కలకు ఎండాకాలం సమయంలో నీరు కూడా పోయకపోవడం విడ్డూరంగా ఉందని గ్రామప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉంటే అదే గ్రామపంచాయతీలో వర్షాకాలం సమయంలో హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలు కానరవడం లేదు. అలాగే ఉన్న చెట్లకు ట్రీ గార్డ్స్ లేవు, ఉన్న మొక్కలకు ఈరు అందించే ప్రయత్నం కూడా చేయకుండా పంచాయతీ కార్యదర్శి తన నిర్లక్ష్యాన్ని నిరూపించి కొంటూ పంచాయతీ ప్రజలపై సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నాడని పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే క్రీడా ప్రాంగణం పూర్తిగా ముళ్ళ చెట్లతో నిండిపోయిన విషయం జిల్లా అధికారులకు, మండల అధికారులకు తెలిసిందే అయిన ఇప్పటివరకు పంచాయతీ కార్యదర్శి గాని, మండల స్థాయి అధికారులు గానీ క్రీడా ప్రాంగణం వైపు తిరిగి చూడకుండా ముళ్ల పొదలను తొలగించకుండా ఉండడం మండదల అధికారుల, పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యానికి నిదర్శనం కాదా అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీలో ఇంతటి నిర్లక్ష్యపు నీడలు కమ్ముకుంటే మరి గ్రామపంచాయతీ ప్రజలు కానీ, ప్రతిపక్ష నాయకులు గాని, పంచాయతీలో గల పనులపై వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. తప్ప చేసిన అధికారులపై జిల్లా స్థాయి అధికారులు చర్యలు లేకపోవడం వల్లే మండలంలో గాని గ్రామపంచాయతీలో గాని అభివృద్ధి పనుల నిర్లక్ష్యానికి కారణమని పలు ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఇంతటి నిర్లక్ష్యానికి పాల్పడిన పంచాయతీ, మండల అధికారులపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.





# ఆజాంజాహి మిల్లు కార్మికులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం

### సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు ఇనుముల శ్రీనివాస్



**మామునూర్ ప్రభాతవార్త మే 24:** అఖిల కార్మిక సంఘాల సమావేశం నగరంలోని ఐ.ఎఫ్.టి.యు కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు ఇనుముల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ సుప్రింకోర్టు కార్మికులకు మిల్లు స్థలంలోనే పట్టాలి ఇవ్వాలని తీర్పు ఇచ్చిందిని అన్నారు. దీనికి భిన్నంగా తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, రాష్ట్ర ప్రబుత్వం కార్మికులను మోసగించి వరంగల్ నగరానికి 30 కిలోమీటర్ల దూరంలో హన్మకొండ జల్లా మడిపల్లి శివారులో ప్లాట్లు ఇస్తున్నామని మ్యాపులు వేసి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ మోసాలను జిల్లా ప్రజలకు తెలియజేయుటకు భవిష్యత్తు కార్యాచరణ ఏర్పాటు చేసుకున్నామని వారు ప్రకటించారు. జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీలతో పాటు విద్యార్థి యువజన మహిళ సంఘాలను ఇతర ప్రజా సంఘాలుగా కలుపుకొని భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలను చేపడుతున్నామని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ, సిఐటియూ జిల్లా నాయకులు నాగపురి వెంకటేశ్వర్లు, ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు రమేష్, ఏఐసిటియు రాష్ట్ర నాయకులు నర్రా ప్రతాప్, బి.ఎం.ఎస్ జిల్లా నాయకులు మచ్చ రాజు, ఏ.ఐ.ఎ.ఎఫ్.యు జిల్లా నాయకులు కొండన్న, గద్దల శ్యామ్, గద్దల సంజీవ పాల్గొన్నారు.

# ఆర్అండ్ఆర్ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

### జూన్ చివరి లోగా పనులు పూర్తి చేయాలి
### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**మల్హార్‌రావు, మే 24, ప్రభాతవార్త**

ఆర్అండ్ఆర్ కాలనీలో మౌళిక వసతుల కల్పన పనులలో నాన్యత ప్రమాణాలు పాటిస్తూ పనుల్లో వేగం పెంచి జూన్ చివరి లోగా పూర్తి చేసి నిర్వాసితులకు అందజేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని కాపురం, తాడిచర్ల గ్రామాల్లోని జెన్కో, డిస్కం భూనిర్వాసితులకు కేటాయించిన ఆర్అండ్ఆర్ పునరావాస స్థలాల్లో జరుగుతున్న నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆర్అండ్ఆర్ కాలనీలో ప్రభుత్వం మౌళిక వసుతల కల్పన కోసం నిధులు మంజూరు చేసిందని, సీసీ రోడ్డు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ కల్పన పనుల్లో వేగం పెంచి జూన్ చివరిలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూనిర్వాసితులకు ప్రభుత్వం నుండి త్వరలోనే పరిహారం నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ కావడం జరుగుతందని తెలిపారు. ఆర్అండ్ఆర్ కాలనీలో ఉన్న అన్ని వర్గాల వారికి ప్రార్థన స్థలాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. హైదరాబాద్ నగరంలోని టౌన్షిప్ ప్రమాణాల మేరకు ఆర్అండ్ఆర్ కాలనీలో అంగన్‌వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాల, పిహెచ్‌సి సబ్‌సెంటర్ మొదలగు సకల సౌకర్యాలు లబ్ధిదారుల కోరిక మేరకు ఏర్పాటు చేయడం జరుగుతందని, లబ్ధిదారులకు ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం మండలకేంద్రంలో నూతనంగా నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో తీగలవాగు ప్రాజెక్టు భూనిర్వాసితుల సమస్యలపై వారితో చర్చించి వాటి పరిష్కారానికి తగు సూచనలు చేశారు. వారి వెంట ఎంపిపి చింతలపల్లి మల్హార్‌రావు. తాసీల్దార్ శ్రీనివాస్, మండల ప్రత్యేకాధికారి అవినాష్, ఎంపిడిఓ నరసింహమూర్తి, తాడిచర్ల ఎంపిటీసీ రావుల కల్పన, ఏఈ అశోక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ అధికారుల, కాంట్రాక్టర్‌లె, లబ్ధిదారులు, జెన్కో అధికారులు పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క
### కార్యకర్తలే నా బలం, బలగం : కాం గ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్

**ములుగు, మే 24, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామంలోని ఎంఆర్ గార్డెన్ లో బుధవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పటేల్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట గట్టమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి అక్కడి నుండి ఇంచర్ల ఎంఆర్ గార్డెన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎంఆర్ గార్డెన్‌కు చేరుకున్న వారిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘజ మాలతో సన్మానించారు.

ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రిని గద్దె దింపాలని తెలిపారు. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో సిఎం కేసిఆర్ గృహ లక్ష్మీ పథకం, పోడు భూములకు పట్టాలు గుర్తుకు వచ్చాయని అన్నారు. రాష్ట్రంలో తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, సిఎం కేసిఆర్ మాటలు నమ్మే పరిస్థితి లేదని సీతక్క విమరి ్శంచారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలువడంతో బిజెపికి, బిఆర్ఎస్‌లకు ఊపిరాడటం లేదని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని, ధరణి పోర్టల్ రద్దు చేస్తామని, పంటలకు గిట్టుబాటు ధర కలిగిస్తామని, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, పోడు భూములకు పట్టాలిస్తామని, నిరుద్యోగ భృతి రూ. 3016 లు ఇస్తామని, ఖాళీగా ఉన్న 2 లక్షలు పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు. పదవీ ప్రమాణ స్వీకారం చేసిన ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే నా బలం, బలగమని, నిత్యం వారికి అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. అనిల్, కిసాన్ కాం గ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, ములుగు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్‌లు, డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల కమిటీలు, గ్రామ కమిటీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.





# ప్లీనరీలు కాదు దళిత బంధు సభలు పెట్టాలి

## సమావేశాలు ఆడంబరాలతో ఇంకనూ ప్రజలను మోసం చేయలేరు

## ఆరాచకం అహంకారం పాలనకు త్వరలో ప్రజలే బుద్ది చెబుతారు

## వరంగల్ తూర్పు బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు

**వరంగల్ ప్రభాతవార్త మే 24:** బిఆర్ఎస్ నిర్వహించే ప్లీనరీ సమావేశాల స్థలంలోనే దళిత బంధు లబ్ధిదారుల సభలు పెట్టాలని వరంగల్ తూర్పు నియోజకవర్గం బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి కుసుమ సతీష్ బాబు డిమాండ్ చేశారు. బస్తీ నిద్ర కార్యక్రమం మూడో రోజులో భాగంగా 18వ డివిజన్ అధ్యక్షులు బొడ్డు రాకేష్ అధ్యక్షతన డివిజన్లోని క్రిస్టియన్ కాలనీలో ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్ జిల్లా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు మార్టిన్ లూథర్ కార్యాలయంలో సతీష్ బాబు నిద్ర చేశారు. ఈ సందర్భంగా డివిజన్లోని బూత్ అధ్యక్షులతో సమావేశమై వారి ఇళ్లల్లోకి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. క్రిస్టియన్ కాలనీ, గాంధీనగర్, శాలిని నగర్, లేబర్ కాలనీ తదితర బస్తీలో పర్యటించి ప్రజలతో పెద్ద మనుషులతో వేథావులను, ఉండబడే ముఖ్యమైన సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార మార్గాల కొరకు చర్చించారు. దళితులు పెద్ద సంఖ్యలో ఉన్న క్రిస్టియన్ కాలనీలో ఇప్పటివరకు చెప్పుకోదగ్గ ఎవరికి దళిత బంధు రాలేదని, తెలంగాణ ఉద్యమంలో ఇక్కడ ఉండబడే దళితులు పెద్ద సంఖ్యలో పాలు పంచుకున్నారని వారిని కనీసం గుర్తించలేదని, దళిత బంధు పేరుతో దళితులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని, దళితవాడల్లో తిరగడానికి బిఆర్ఎస్ నాయకులకు ముఖం చెల్లట్లేదని, దళిత బంధు పేరు చెప్పేనే తన్ని తరిమేసే పరిస్థితికి చేరిందని అన్నారు. ప్లీనరీలు ఏర్పాటు చేసి వాటికి విటికి కోట్లు ఖర్చు చేస్తున్నామని గొప్పలు చెప్పి చేతులు దులుపుకుంటున్న ఎమ్మెల్యే నరేందర్ దళిత బంధు పేరిట ఎన్ని కోట్లు కేటాయించి ఎన్ని కోట్లు ఇచ్చారో తెలపాలని అన్నారు. దళిత బంధు పేరిట కమిషన్లు తీసుకున్నారన్న ఎమ్మెల్యేల జాబితాలో మీ పాత్ర ఎంతో ప్లీనరీ సమావేశాలు ఏర్పాటు చేసిన స్థలంలోనే దళిత బంధు లబ్ధిదారుల సభలు ఏర్పాటుచేసి దళితులకు వివరించాలని డిమాండ్ చేశారు. దళితుల కొరకు నిరంతరం పనిచేస్తున్న ఒకే ఒక్క పార్టీ బిజెపి అని రానున్న రోజుల్లో వరంగల్ తూర్పు ప్రజలు బిజెపికి అధికారం కట్టబెడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, బూతు అధ్యక్షులు కేశవ కుమార్, దబ్బేటి సుధాకర్, తేలి మన్మోహన్, బోట్ల వినయ్. బూసిపాక రంజిత్, పులి రాజు, వస్కుల అజయ్, బొజ్జకళ్యాణ్, లక్ష్మణ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# వరంగల్ పోలీస్ కమీసనర్‌ను కలిసిన మున్సిపల్ కమీషనర్



**వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 24:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ నూతనంగా నియమితులైన కమీషనర్ రిజ్వాన్ భాషా షేక్ బుధవారం వరంగల్ పోలీస్ కమీసనర్ ఎవి.రంగనాథ్‌ను మర్యాద పూర్వకంగా సిపి కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఇరువురు అధికారులు పలు విషయాలపై చర్చించుకున్నారు.

# ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే కార్మికులకు అన్యాయం

## బిఎన్ఆర్‌కెఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న

**మామునూర్ ప్రభాతవార్త మే 24:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ధోరణితోనే భవన నిర్మాణ రంగాల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని బిఎన్ఆర్‌కెఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు



కామల్ల ఐలన్న అన్నారు. మెట్‌పల్లి మండలంలో తాపీ మేస్త్రీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.వెంకటబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కామల్ల ఐలన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక బోర్డ్ లు లేకుండా చేసి కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పోరేట్ వ్యవస్థకు రెడ్ కార్పెట్ వేసిందని అన్నారు. కార్మికశాఖలోని నిధులను సక్రమంగా వినియోగించకుండా అవసరాల రీత్యా ఇతర పథకాల మళ్లిస్తూ లక్షలాది కార్మిక కుటుంబాల పొట్ట కొడుతున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అవసరాల రీత్య కార్మిక ఇన్సూరెన్స్ పెంపు చేయకుండా కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణీ పనికి రాదని ప్రభుత్వాలకు గుర్తు చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేసి హక్కులను కాపాడుకోవాలని సూచించారు. బిఎన్ఆర్‌కెఎస్ కమిటీలను ఇంకింత బలోపేతం చేసే దిశగా అడుగులు వస్తున్నామని కార్మికులు అంటే సత్తా చూపించి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, మండల ఎపాధ్యాక్షులు నీరటి నర్సయ్య, ఇండ్ల నరేష్, ట్రెజరర్ పల్లెపు ఆనంద్, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, కార్యదర్శి ఓబులేసు కార్మిక నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమికి హద్దులు పెట్టి కాపాడండి

## తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన పరిరక్షణ కమిటి



**హసన్‌పర్తి ప్రభాతవార్త మే 24:** గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఎల్లాపూర్ శివారులోగల సర్వేనంబం 246బైలో ఉన్న 12ఎకరాల 13గుంటల ప్రభుత్వ భూమికి హద్దులు నిర్మించి కాపాడాలని కోరుతూ పరిరక్షణ కమిటి సభ్యులు బుధవారం హసన్‌పర్తి తహశీల్దార్ బండి నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో కొంతమంది వ్యక్తులు బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలిసి గ్రామ అవసరాల కొరకు కేటాయించిన ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించుటకు ప్రయత్నాలు చేస్తున్నారని తహశీల్దార్‌కు వివరించారు. గతంలోనే అట్టి భూమిలో రెండెకరాల స్థలాన్ని మత్యకారులకు కేటాయించడం జరిగిందని మిగతా భూమిని కాపాడి గ్రామ అవసరాల నిమిత్తం ఉండేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వభూముల పరిరక్షణ కమిటి అధ్యక్షులు రేణిగుంట్ల దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి వెల్‌సోజు బుచ్చిరాములు, కోశాధికారి మోతే మధుసూధన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఎండి షేక్ బాబా, ఆర్గనైజర్ ఎర్ర నాగరాజు, సభ్యులు తిరుపతి, రవిందర్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా కొండా దంపతులు ఉన్నారు

## అన్యాయం అహంకారం పాలన ఎక్కువ రోజులు ఉండదు

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



**వరంగల్ ప్రభాతవార్త మే 24:** అన్యాయం అరాచక పాలన ఎక్కువ రోజులు కొనసాగదని ప్రజలు గమనిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. బుధవారం ఇటీవల గాలీ వడగల్ల వానలకు దెబ్బతిన్న 19వ డివిజన్‌లోని భాదిత కుటుంబాలను స్థానిక నాయకులతో కార్యకర్తలతో కలిసి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ తూర్పులోని ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా కొండా దంపతులు ఉన్నారని కార్యకర్తలకు ఎల్లప్పుడు కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. అకాల వర్షానికి నగరంలోని పలు ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదల ఇండ్ల పై కప్పులు, రేకులు గాలికి కొట్టుకుపోయి, మరి కొన్నిచోట్ల సిమెంటు రేకులు కూలి గాయాల పాలయ్యారు. పట్టణ ప్రాంతాల్లో ఉండబడే వీరందరూ ప్రతి రోజు పొట్ట కూటి కోసం పని చేసుకునే కార్మికులని, ఈ విపత్తు కారణంగా ఇండ్లు కూలడం భాధాకరమని ఇదేవిధంగా పలు ప్రాంతాలలో కూడా చాలామందికి దెబ్బలు తగిలి గాయాల పాలయ్యారని అన్నారు. ప్రభుత్వం వీటినన్ని పరిగణలోకి తీసుకొని వీళ్ళందరికీ తక్షణ నష్టపరిహారం చెల్లించి వెంటనే డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సొంతింటి కల నెర వేరాలంటే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే సాధ్యం అవుతుందని ఈ సంధర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సభ్యులు నల్గొండ రమేష్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మీసాల ప్రకాష్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధికార ప్రతినిధి చిప్ప వెంకటేశ్వర్లు, కోడెం శివ ప్రసాద్, గిరి గిరి పుష్ప, కూచన రవిందర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న బొమ్మ

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 24:** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి జడ్పీటిసి తల్లి అంతిమయాత్రలో పాల్గొన్నారు. బుధవారం రోజున జడ్పీటిసి వంగ రవి మాతృమూర్తి అయిన వంగ కొమరమ్మ మృతి చెందగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అంతిమయాత్రలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అంతిమయాత్రలో పాల్గొని పార్థి దేహనికి పూలమాలవేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సోముల భిక్షపతి మీసా మహేష్ వంగ అజయ్ గౌడ్ అక్కు శ్రీనివాస్ పాల్గొన్నారు.





# జిల్లాలో ఘనంగా దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



**ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :** జిల్లాలో ఘనంగా దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీసీపీ సీతారాం సంబంధిత అధికారులతోసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమం జూన్ 2 నుంచి 22వరకు 21రోజులు జరిగే కార్యక్రమాలకు జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతీ కార్యక్రమానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి రోజువారి కార్యక్రమం విజయవంతం చేయుటకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని జిల్లా ప్రగతిపై అన్ని శాఖల అధికారులు వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు సిహెచ్.మధుమోహన్, కృష్ణవేని, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, ప్రణాళిక అధికారి ఇస్మాయిల్, విద్యుత్ ఎస్సీ వేణుమాధవ్, డీఏవో వినోద్‌కుమార్, డీఎస్‌వో రోజారాని, జిల్లాలోని అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఇందిర



**స్టేషన్‌ఘన్‌పూర్, మే24 ప్రభాతవార్త :** డివిజన్‌కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇందిర బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా అక్కడి రైతులను ఇటీవల ఆత్మహత్యాయత్నం చేసిన రైతు కామల్ల వెంకటయ్యను కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇందిర మాట్లాడుతూ కేసీఆర్ తడిసిన వడ్లను కూడా కొంటామని చెప్పడం జరిగింది కానీ అది ఆచరణలో లేదని విమర్శించారు. వానకాలం సమిపిస్తున్న తరుణంలో తక్షణమే యుద్ధ ప్రాతిపదిక అన్ని సెంటర్లలోని ధాన్యాన్ని కొనుగోల్లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తడిసిన ధాన్యానికి ఎకరాకు 10వేల నష్టపరిహారం కూడా రైతులకు ఐకేపీ సెంటర్ దగ్గరనే అందచేయాలని కోరారు. ఆనాడు కాంగ్రెస్ హయాంలోనే కళ్లాల్లోనే వడ్లకొనుగోలు జరిగిందని, ఇలాంటి అవకతవకలు జరగలేదని పేర్కొన్నారు. రైతులను ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జులకంటి శిరీష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి, సింగపురం నాగయ్య, ఐలపాక శ్రీనవాస్, చింత జ్యోత్స్న, ప్రశాంతి, రడపాక రాజ్‌కుమార్, మారపాక వసంత్, కోరుకొప్పుల మహేందర్‌గౌడ్, రామచందర్, రైతులు పాల్గొన్నారు.

# రైస్‌మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి

**-తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్**



**స్టేషన్‌ఘన్‌పూర్, మే24 ప్రభాతవార్త :** రైస్‌మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని తప్పనిసరిగా దిగుమతి చేసుకోవాలని సంబంధిత రైస్‌మిల్లర్లకు తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ ఆదేశించారు. మండలంలోని పలు గ్రామాల్లో రైతులు పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు ప్రణాళికాబద్ధంగా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అందులో భాగంగా ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని చెప్పారు. ధాన్యం రవాణాలో ఇబ్బందులు తలెత్తకుండా బుధవారం రోడ్డుపై వెళ్లుతున్న లారీలను నిలుపుదల చేసి వీఆర్‌ఏలతో లారీలను కొనుగోలు కేంద్రాల వద్దకు పంపించారు. కాంటా వేసిన ధాన్యాన్ని తొందరగా లోడ్‌చేసి సంబంధిత రైస్ మిల్లులకు వెంటనే పంపించాలని, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలకు తెలిపారు. కార్యక్రమంలో సీఐ అల్లె రాఘవేందర్, ఏఎస్ఐ రవీందర్, జనగామ అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఫైమ, ఆర్ఐ రవీందర్, కానిస్టేబుల్ ఖాజాపాషా, వీఆర్‌ఏలు గొడుగు అనిల్, శివ, అభి, వెంకటరాజమ్ తదితరులు పాల్గొన్నారు.


# వైద్య సేవలకు గుర్తింపు..



**రఘునాథపల్లి, మే24 ప్రభాతవార్త :** మండలంలోని కోమల్ల గ్రామానికి చెందిన మేకల రవీందర్ చేపడుతున్న వైద్య సేవలకు వైద్యధికారులు గుర్తింపు ఇచ్చారు. ఈసందర్భంగా బుధవారం వైద్యాధికారులు కామారెడ్డి జిల్లాలో రవీందర్‌ను ఘనంగా శాలువాలతో సత్కరించి అభినందించారు. ఉన్న ఊరును వదిలి జిల్లాలు దాటి గ్రామీణ పేదలకు తనవంతు సహకారంగా వైద్యసేవలు అందిస్తు అక్కడి ప్రజల మన్ననలు పొందుతున్న రవీందర్ రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామవాసి కావడంపట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు. అనంతరం పలువురు వైద్యాధికారులు మాట్లాడుతూ రవీందర్ ప్రజలతో మమేకమై బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికోసం పనిచేస్తూ ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నాడని పలువురు కొనియాడారు. సామాన్యులు ఆస్పత్రికి వెళ్లితే ఆస్పత్రి బిల్లు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేషెంట్లకు ధనవంతులు సహాయ సహకారాలు అందిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనకోసం పనిచేస్తున్న మంచి వ్యకినత రవీందర్ అని పలువురు అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఆయనకు గ్రామం నుంచి పలువురు కృతజ్ఞతలు తెలుపుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నోన చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తున్నారు. కార్యక్రమంలో ఆలూరు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.




# కేయూ ప్రొఫెసర్ మంద అశోక్‌కుమార్ కుమార్తెకు యుపీఎస్‌సీ సివిల్స్‌లో 646ర్యాంక్




**ఎడ్యుకేషన్ కేయూ, మే24 ప్రభాతవార్త :** కాకతీయ యూనివర్శిటీ అర్థశాస్త్ర ఆచార్యులు మంద అశోక్‌కుమార్ కుమార్తె మంద అపూర్వ యుపీఎస్‌సీ సివిల్స్ ఫలితాలలో 646ర్యాంకు సాధించారు. మంద అపూర్వ విజ్ఞాన్‌స్కూల్‌లో పాఠశాల విద్యను, ఎస్‌ఆర్ కాలేజీలో ఇంటర్, ఉస్మానియా యూనివర్శిటీలో సివిల్ ఇంజనీరింగ్‌లో బీటెక్ పూర్తిచేసి ప్రస్తుతం ఎంటెక్ చేస్తున్నారు. యుపీఎస్‌సీ సివిల్స్ పరీఓలలో మొదటి ప్రయత్నంలో మెయిన్స్‌కు, రెండోసారి ఇంటర్వ్యూకు వెళ్లి మంచి ర్యాంకు రాకపోవడంతో మూడవ ప్రయత్నంలో ర్యాంకు సాధించారు. హైదరాబద్‌లో కోచింగ్ తీసుకున్న తరువాత ఢిల్లీకి వెళ్లి కోచింగ్ తీసుకున్నట్లు తెలిపారు. అక్కడి వాతావరణం పడకపోవడంతో బెంగళూరుకు వెళ్లి శంకర్ ఐఏఎస్ అకాడమీలో సివిల్స్ విద్యార్థులకు బోధిస్తూ తానుకూడా ప్రిపేర్ అయ్యి ఎగ్జామ్ రాశారు. హన్మకొండ ఎక్సైజ్ కాలనీలో వీరు నివసిస్తున్నారు. అపూర్వ తల్లి మంద రజనిదేవి ప్రభుత్వ టీచర్‌గా భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్‌లో పనిచేస్తున్నారు. మంద అపూర్వకు ఇద్దరు సోదరులు అరుణ్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా, అభినవ్ పూణేలో ఫార్మసీ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. అపూర్వకు కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, శాతవాహన యూనివర్శిటీ మాజీ ఉపకులపతి ఆచార్య మహ్మ్ ఇక్బాల్ అలీ, కేయూ అధ్యాపకులు ఆచార్యకూరపాటి వెంకటనారాయణ, ఆచార్య సారంగపాణి, ఆచార్య వడ్డె రవీందర్, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, ఇతర అధ్యాపకులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలియచేశారు.

# 26న జరిగే ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి



**చిల్పూర్, మే24 ప్రభాతవార్త :** చిల్పూర్ మండల క్లస్టర్2లో ఈనెల 26న జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు గాను ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్య ఆదేశాల మేరకు చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్‌పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఎంపీపీ బొమ్మివెట్టి సరిత బాలరాజు, మండల ఇన్‌చార్జిలు ఆకుల కుమార్, పసునూరి మహేందర్‌రెడ్డి బుధవారం మండలంలోని రాజవరం, వెంకటేశ్వరపల్లె, తీగలతండా, వెంకటాద్రిపేట, మల్కాపూర్ కొండాపూర్ శ్రీపతిపల్లి, లింగంపల్లి, కృష్ణాజీగూడెం గ్రామాలకు వెళ్లి ఆయా గ్రామాలలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు రైతు కోఆరినడనేటర్ల, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి 26న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్లు కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు రమేష్‌నాయక్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కంకటి రవీందర్, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి తీగల మహేందర్, దిశా కమిటీ సభ్యులు మాలోతు రమేష్‌నాయక్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రంగు రమేష్, ఎస్సీసెల్ కోఆర్డినేటర్ గడ్డమీది వెంకటస్వామి, మండల ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య, మార్కెట్ డైరెక్టర్లు రాజన్‌బాబు, శ్యాం, ఇల్లందుల హరిబాబు, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# ఎల్లయ్య ఆశయాలు కొనసాగిస్తాం

పాలకుర్తి, మే24 ప్రభాతవార్త : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి సీపీఎం ఆశయాలను ముందుకు తీసుకెళ్లిన ఎల్లయ్య ఆశయాలను కొనసాగిస్తామని సీపీఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని బమ్మెరగ్రామంలో ఎల్లయ్య స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలలో ఎల్లయ్య చురుకుగా పాల్గొన్నారని నిత్యం నిరంతరం సీపీఎం చేసే పోరాటాలలో ఎల్లయ్య పాల్గొన్నారని అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎల్లయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా దయన్న దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో ఎల్లయ్యస్థూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో రావుల సత్యనారాయణ, మంద ఎల్లయ్య, శీలా అంజయ్య, గాదరి యాదగిరి, మంద వెంకన్న, కొంగ సురేష్, కుమారస్వామి, చిట్యాల సోమన్న, సోమసత్యం, చిట్యాల రామచంద్రం, అశోక్‌బాబు, మాసంపల్లి నాగయ్య, తోటరాజు, రమేష్‌బాబు, భిక్షపతి, యాకన్న, సంపత్, మల్లమ్మ పాల్గొన్నారు.



# ఆదర్శ ఆటోనగర్ వెల్ఫేర్ నూతన సొసైటీ ఎన్నిక



జనగామ టౌన్, మే24 ప్రభాతవార్త : జనగామ పట్టణంలో ఆదర్శ ఆటోనగర్ వెల్ఫేర్ సొసైటీలో బుధవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులుగా ఎర్రబోతుల సాంబయ్య, ఉపాధ్యక్షులుగా నల్ల ఆమోస్, ప్రధాన కార్యదర్శిగా బక్కరవి, సహాయ కార్యదర్శిగా మహ్మద్ అక్బర్, కోశాధికారిగా చిద్దిని భాస్కర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా బింగి మల్లేశం, తుర్కపల్లి యాదగిరి, అడ్వయిజరీలుగా మహ్మద్ అంజద్, గట్టుసత్యం ఎన్నికయ్యారు.

# క్రీడలతో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు

## - ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



జనగామ టౌన్, మే24 ప్రభాతవార్త : క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడలతో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చునని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం ధర్మకంచ స్టేడియంలో సీఎం చాంపియన్ షిప్ ట్రోఫీ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ గత మూడు రోజులుగా జిల్లాస్థాయి సీఎం చాంపియన్ షిప్ ట్రోఫీ క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని వివిధ మండలాల ఉంచి ఉత్సాహంతో క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. సీఎం ట్రోఫీ క్రీడాపోటీలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం ద్వారా యువత క్రీడల్లో మరింత బలపడతారని అన్నారు. జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ ప్రతీ క్రీడాకారుడికి గెలుపు ఓటములు సహజమని ఓడినవారు నిరాశ పడకుండా మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలన్నారు. సీఎం కప్పు జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపించడం జరుగుతుందని అందులో పాల్గొని జిల్లా పేరును రాష్ట్రస్థాయిలో నిలు పాలని క్రీడాకారులకు సూచించారు. గెలుపొందిన క్రీడాకారుల బృందాలను ప్రత్యేక అది.కారులను నియమించి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పంపించడం జరుగు తుందన్నారు. సీఎం కప్పు జిల్లాస్థాయి క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా కలెక్టర్ శివలింగయ్య, డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌లు మెమెంటోలు, శాలువా, సర్టి ఫికెట్లతో సన్మానించి అభినందించారు. జిల్లాలోని 12మండలాల నుంచి వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, బాక్సింగ్, అథ్లెటిక్, షటిల్ తదితర క్రీడల్లో పాల్గొన్నారు. అందులో వివిధ కేటగిరిలకు చెందిన 75మంది రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి గోపాల రావు, ఆర్డీవో మధుమోహన్, డీఆర్డీవో పీడీ జి.రాంరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేడు కేయూలో న్యాక్ టీం పర్యటన

ఎడ్యుకేషన్ కేయూ, మే24 ప్రభాతవార్త : కాకతీయ యూనివర్సిటీలో న్యాక్ పీర్ గ్రూప్ టీం పర్యటించనున్నారు. ఉదయం9.30గంటల నుంచి 14 విభాగాలలో పర్యటించి పీపీటీ ప్రజంటేషన్ పరిశీలిస్తారు. న్యాక్ పీర్ టీం డాక్టర్ సుగం ఆనంద్ చైర్మన్ ఆధ్వర్యంలో డాక్టర్ హనుమంతప్ప, డాక్టర్ పంకజ్ కె శ్రీవాత్సవ, డాక్టర్ బులు మహారాణ, డాక్టర్ సారిక శర్మ, డాక్టర్ సుజాత పీల మెంబర్లుగా కేయూ విభాగాలలో పర్యటించనున్నారు.

## ఎరుకల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు రూరల్, మే24, ప్రభాతవార్త : సామాజిక, ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఎరుకల కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి కోరారు. బుధవారం నాయకులతో కలిసి రాయపర్తి మండలంలోని ఊకల్ గ్రామంలో పర్యటిస్తున్న రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్ల కావొస్తున్నా ఎరుకల కులస్తుల సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయన్నారు. కనీస వసతులు లేకుండా దుర్భరమైన పరిస్థితులను అనుభవిస్తున్నామన్నారు. ఎరుకల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ సంపత్, గౌరవ అధ్యక్షులు సంపత్, యూత్ అధ్యక్షుడు ఎల్లేష్, ఉపాధ్యక్షుడు ఆర్.శ్రీనివాస్, తొర్రూరు మండల అధ్యక్షుడు ఏసు, పెద్ద వంగర మండల ప్రధాన కార్యదర్శి వెంకన్న, నరేష్, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


# పాలకుర్తి వార్త

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



పాలకుర్తి, మే24 ప్రభాతవార్త : రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని ముత్తారం గ్రామంలో దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే గ్రామాల్లోని ఆలయాలు అభివృద్ధి చెందాయని అన్నారు. గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, ఉపేందర్, కృష్ణమూర్తి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో వరిపంట దగ్ధం



రఘునాథపల్లి, మే24 ప్రభాతవార్త : రఘునాథల్లి మండలంలోని వెల్ది గ్రామానికిచెందిన సింగిరెడ్డి కొమురయ్యకు చెందిన వరిపంట 11కేవి విద్యుత్ వైర్ షార్ట్‌సర్క్యూట్‌తో మిరుగులు పడి సుమారు ఒక ఎకరం పొలం కాలిపోయిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తంచేశారు. చేతికి వచినచన వరిపంట కాలిబూడిద కావడంతో రైతు కుటుంబ సభ్యులు బోరున విలపించారు. కాగా, రైతు కుటుంబాన్ని ప్రభుత్వం, విద్యుత్ శాఖ ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరారు.

## పోలీసుల మిత్రబృందం ద్వారా అంజికుటుంబానికి పరామర్శ



చిల్పూర్, మే24 ప్రభాతవార్త : చిల్పూర్ మండలంలోని చిన్న పెండ్యాలలో మంగళవారం మృతిచెందిన అంజి కుటుంబానికి చిన్నపెండ్యాల పోలీస్ మిత్రబృందం ద్వారా రూ.20వేలు ఆర్థిక సాయాన్ని అందచేశారు. ఈసందర్భంగా అంజి కుటుంబానికి అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ ఈర్ల నరసన్న, ఏఎస్ఐ శానయంసుందర్, కానిస్టేబుల్ రాజేశ్వరరావు, హోంగార్డు రాజహంస పాల్గొన్నారు.

# అన్ని రకాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**-మణుగూరు మండలంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, లైబ్రరీ నిర్మాణ పనులు పరిశీలించిన ప్రభుత్వ విప్ రేగా, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



*మణుగూరు, ప్రభాతవార్త, మే 24:*
ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలు బుధవారం మణుగూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. తొలుత మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ను



ప్రారంభించి అనంతరం వారు మణుగూరు మండల కేంద్రంలో రూ.4కోట్ల 50లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ నిర్మాణ పనులు పరిశీలించారు. జరుగుతున్న పనుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరగుతుందని వెజ్, నాన్‌వెజ్‌తోపాటు కిరాణం జనరల్ స్టోర్స్, ఇతర సౌకర్యాలు కల్పిండచం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ఆవరణలో నిర్మిస్తున్న లైబ్రరీ బిల్డింగ్ పనులు పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆగస్టు కల్లా భవనాన్ని అందుబాటులోకి వచ్చేలా పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి విద్య మెటీరియల్ పరంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు లైబ్రరీకి సంబంధించిన లైటింగ్, విద్యుత్ సౌకర్యంతోపాటు ఫర్నీచర్, ఇతర సౌకర్యాల కోసం ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఎండీవో చంద్రమౌళి, ఎంపీవో వెంకటేశ్వరరావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**-ఎక్సలెంట్ హస్పటల్‌గా తీర్చిదిద్దుతాం**
**-మణుగూరు ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రంను ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



*మణుగూరు, ప్రభాతవార్త, మే 24:*
ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రంను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించి మాట్లాడారు. ప్రతి పీహెచ్‌సీని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రజా అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం వెనకడుగు వేయదన్నారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా రూ.50లక్షల వ్యయంతో డయాలసిస్ సెంటర్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మణుగూరు ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందజేసేలా ప్రత్యేక చొరవ చూపారన్నారు. త్వరలోనే బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్ని రకాల వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండాలని కార్పోరేట్ స్థాయి వైద్యం పేదలకు ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మణుగూరు ఏరియా ఆసుప్రతిని ఎక్సలెంట్ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలతో మెరుగైన వైద్య సేవలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అంచెలంచలుగా ఆసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రతి రోజు ఓపీ 300 మంది రావడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా ప్రసూతి సేవలు అందించేందుకు అన్ని విధాల పరికరాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రతి నెల డెలివరీలు 100కుపైగా జరగాలన్నారు. మణుగూరు, పినపాక, కరకగూడెం, అశ్వాపురం మండలాల నుండి డెలివరీ కోసం మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేలా సేవలు అందించాలన్నారు. ముమ్ముందు మణుగూరు ఏరియా హస్పటల్‌ను ఎక్సలెంట్ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, జిల్లా వైద్య అధికారి డాక్టర్ శిరీష, సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, సర్పంచ్ బచ్చల భారతి, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ నరేష్, డాక్టర్ సునిల్, డాక్టర్ ఆనందరావు, ఎంపీటీసీ సభ్యులు జి.కోటేశ్వరరావు, కో-ఆప్షన్ సభ్యులు జావీద్ పాషా, ఆసుపత్రి వైద్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ్ భారత్ మిషన్ గ్రామీణ్‌పై అవగాహన సదస్సు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*
దుమ్ముగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ రేసులక్ష్మి అధ్యక్షతన స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ ఫేస్ 2 పై బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సందర్భంగా స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం ఇంకుడు గుంతలు నిర్మాణం తద్వారా రోగాలను అరికట్టడం భూగర్భజలాలు పెంపొందించుకోవడం తడిచెత్త, పొడిచెత్త వేరు చేయడం ఘనవ్యర్థముల నిర్వహణ, ప్లాస్టిక్




మేనేజ్‌మెంట్ అంశాల గురించి మలవ్యర్థ నిర్వహణపై తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీడీవో జీ.ముత్యాలరావు, మాస్టర్ ట్రైనర్ సునీల్, సందీప్, పలు గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, పీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సౌకర్యాలకై అటవీ అధికారులు సర్వే చేసి నివేదిక సమర్పించాలి

**-ఫారెస్టు అధికారులతో సమావేశమైన ఐటిడిప పీవో**

*భద్రాచలం ప్రభాతవార్త:*



మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలకు గిరిజనులు వారి గ్రామాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేరుకోవడానికి రోడ్డు సౌకర్యం కల్పించడానికి అటవీ అనుమతులు త్వరితగతిన అటవీ అధికారులు సర్వే చేసి నివేదిక అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు సంబంధిత అటవీ, ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బుధవారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్లో ఫారెస్ట్, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ అండ్ బి అధికారులతో జిల్లాలో ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం పెండింగ్‌లో ఉన్న రోడ్ల నిర్మాణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల ఆదివాసీ గ్రామాలకు ముఖ్యంగా ములకలపల్లి, గుండాల, భద్రాచలం రేంజ్ పరిధిలోని మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి అడవులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా, గిరిజన గ్రామాలకు గిరిజనులు సురక్షితంగా చేరుకోవడానికి రోడ్డు నిర్మాణం తప్పనిసరి అని, వచ్చేది వర్షాకాలం కావున గిరిజనులు వారి గ్రామాలకు చేరుకోవడానికి చాలా ఇబ్బందులు పడవలసి వస్తున్నదని, అందుకు ఒక హెక్టార్ లోపు ఫారెస్ట్ భూమి డైవర్షన్ కోసం ఫారెస్ట్ అధికారులు రోడ్ల నిర్మాణం కొరకు అనుమతులు తప్పకుండా ఇవ్వాలని, దానికి సంబంధించిన నివేదిక త్వరలో తనకు సమర్పించాలని ఆయన అన్నారు. సంబంధిత గిరిజన సంక్షేమ, ఆర్ అండ్ బి ఈఈలు, గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి ఫారెస్ట్ అనుమతులు రాగానే పనులు ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ పాల్వంచ డీఈ రాములు, అశ్వారావుపేట డీఈ రామిరెడ్డి, చర్ల ఏఈ ప్రసాద్, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య హుండీ ఆదాయం రూ.1,62,13,534లు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలోని హుండీలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పర్యవేక్షణలో బుధవారం లెక్కించారు. హుండీ ఆదాయం మొత్తం రూ.1,62,13,534 వచ్చినట్లు రమాదేవీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. వచ్చిన ఆదాయంలో బంగారం 182 గ్రాములు, వెండి 1.800ల గ్రాములు, యూ.ఎస్. డాలర్స్ 200 బహ్రోయిన్ థినర్ 1/2, ఓమన్ బైసా 100, యూ.కే ఈరో 60 , ఇంగ్లాండ్ ఫౌండ్స్ 10 , శ్రీలంక రూపీ 1000, యూఏఈ 10 థిరామ్స్, క్వాటవ్ రియాహ్ 11, కువైట్ ధినర్ 1/4లు వచ్చినట్లు వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చివరి సారిగా ఏప్రిల్ 06, 2023న లెక్కించామని, ఈ హుండీ 48లదని వివరించారు.



# ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి: మంత్రి సత్యవతిరాథోడ్

మహబూబాబాద్, మే24, ప్రభాతవార్త

ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళ శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలో ధాన్యం కొనుగోలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే శంకర్‌నాయక్, జెడ్పిచైర్మన్ ఆంగోతు బిందు, జిల్లా కలెక్టర్ శశాంక, మున్సిపల్ చైర్మన్ రామోహన్‌రెడ్డిలతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నెల్లికుదురు మండలం శ్రీరామగిరిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లను ఉన్నతాధికారుల సహకారంతో సజావుగా నిర్వహించాలని, రైతులు కూడా సమన్వయం పాటించి సమస్యలు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకరావాలన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా ప్రోత్సహించిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో రైతులు వ్యవసాయ సీజన్‌పై ఆధారపడి వ్యవసాయ సేద్యం చేసేవారని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పక్కా ప్రణాళికతో వేసవిలోకూడా చెరువులో నీళ్ల ఉండేవిధంగా చర్యలు తీసుకున్నందున రైతాంగానికి సకాలంలో విత్తనాలు అందించి ముందస్తు సేద్యానికి చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మార్కెట్‌లో నకిలీ విత్తనాలు రాకుండా వ్యవసాయ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలన్నారు. పత్తిపాక రోడ్డు, వైకుంఠదామం పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. మున్సిపాలిటీలో ఎన్‌టిఆర్ స్టేడియం అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల మంజూరైనందున గాంధీపురంలోని 50ఏకరాల స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన నిరుపేదలకు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు చర్యలు



తీసుకుంటామన్నారు. కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లకు 234కేంద్రాలను గుర్తించామని, అవసరాలకు అనుగుణంగా 191 కేంద్రాలను ప్రారంభించి ధాన్యం కొనుగోలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణ రవాణా చేవడుతూ తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రునాయక్, సివిల్ సప్లై మేనేజర్ కృష్ణవేణి, పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, సహకార శాఖ అధికారి ఖుర్షిద్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ అండతో సెట్‌బ్యాక్ కాని దుకాణం

మహబూబాబాద్, మే24, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా అయినందున రద్దీ ఎక్కువగా ఉండడంతో రోడ్డు వెడల్పులో భాగంగా 66ఫీట్ల సెట్‌బ్యాక్‌తో మున్సిపాలిటి తీర్మాణం చేశారు. అయితే కొంత మంది స్వతహాగా 66ఫీట్లతో సెట్‌బ్యాక్ చేసుకున్నారు. కాని కొంతమంది బడా వ్యాపారస్తులు తమ రాజకీయ అండదండలతో తమ దుకాణాలను దాదాపు 12ఫీట్ల సెట్‌బ్యాక్ కావాల్సి ఉండగా ఇప్పటికే అలా గే ఉంచారు. ముఖ్యంగా నెహ్రూసెంటర్ నుండి పత్తిపాక రోడ్డుకు వెళ్లే మార్గంలో రద్దీ ఎక్కువ అవడంతో వచ్చిపోయే వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీ సెట్‌బ్యాక్ కావాలని దుకాణానికి మార్కింగ్ కూడా వేశారు. అయినా తాను పట్టించుకోకుండా నన్ను ఎవరు ఏం చేయలేరనే ధీమాతో ఉన్నాడు. ఎందుకంటే అధికార పార్టీ అండ ఉందనే



ధైర్యంతో మున్సిపాలిటి సిబ్బందికి సహకరించకుండా తాను ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. అతని దుకాణం రోడ్డుకు ఆనుకోని ఉన్నందున తన దుకాణానికి వచ్చే ప్రజలు తమ వాహ నాలను దుకాణం ముందు రోడ్డుపై పెట్టడంతో వచ్చిపోయే వాహనాలకు, ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది. ఇంతా జరుగుతున్నా అతనికి చీమకుట్టినట్లు కూడా లేనట్లు అనిపిస్తుందని ప్రజలు గుసగుసలాడుతున్నారు. అతను సెట్‌బ్యాక్ అయితేనే మేము కుడా సెట్‌బ్యాక్ అవుతామనే ఆలోచనలో ఉన్నారు. ఇదే క్రమంలో 66ఫీట్ల రోడ్డు మరామత్తు చేస్తుండగా ఇలాంటి అడ్డంకులతో పనులు కూడా నిలిపివేశారు. ఒక్క దుకాణం వల్ల రోడ్ల మరామత్తు, సైడ్‌డ్రైనేజి పనులు నిలిచిపోతున్నాయని పలువురు అబిప్రాయప డుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే సెట్‌బ్యాక్ కానివారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**–టౌన్‌ప్లానింగ్ అధికారిని కోరగా మున్సిపాలిటి** నిబందనల మేరకు ప్రస్తుతం ఉన్న ఇళ్లు, దుకాణాలకు మార్కింగ్ వేయడం జరిగిందని మార్కింగ్ ప్రకారం 66ఫీట్లుతో ఉండే విధంగా చూస్తామన్నారు. మున్సిపాలిటి నిబందనల ప్రకారం లేనివారు సెట్‌బ్యాక్ కాకపోతే చట్టపరంగా సెట్‌బ్యాక్ చేపిస్తామని అన్నారు.

# అందించిన సేవలు గుర్తుండిపోతాయి

గార్ల, మే24 ప్రభాతవార్త:

వైద్యవృత్తి రిత్య సక్రమంగా విధులు నిర్వర్తించి నిత్యం ప్రజలకు అందించిన సేవలు సమాజంలో గుర్తుండిపోతాయని మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, సొసైటీ వైస్‌చైర్మన్, బిఆర్‌ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, లయన్స్ క్లబ్ మండల అద్యక్షులు తునిగర్ విజయ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలందించి బదిలీపై వెళ్తున్న వైద్యులు డాక్టర్ రాణాప్రతాప్, డాక్టర్ చైతన్యకుమార్, డాక్టర్ మహిరాజ్ సింగ్, ల్యాబ్‌టెక్నీషియన్ ఉమా,లకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ అద్యక్షతన వీడ్కోలు ఘనంగా నిర్వహించారు. వైద్యులు, వైద్యసిబ్బందితో కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. సమాజంలో వైద్యుడు ప్రత్యక్ష దైవంతో సమానంగా గుర్తింపు ఉందని అందుకు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వ వైద్యం పేద, ధనిక ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చైతన్యవరుస్తు ఉత్తమసేవలందించాలని కోరారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేష్,, డాక్టర్



హనుమంతరావు, డాక్టర్ సాయిలక్ష్మీ, డాక్టర్ జ్యోతి, వైద్యసిబ్బంది రమాదేవి, శాంత, స్రవంతి, నాగమణి, సరిత, ఫార్మసిస్టు జ్యోతి, ప్రవీణ, ఉషారాణి, విలియమ్, తార, సుందర్, సరోజ, పుష్పమ్మ, వీరేందర్, వినోద్, భావ్‌సింగ్, ప్రవీణ్, ఎల్లయ్య, సాధికాబేగం, షమీనా, గోరి, దేవరాజ్, తదితరులున్నారు.

# నిబద్ధతకు నిలువెత్తు రూపం గిరిప్రసాద్


గార్ల, మే24 ప్రభాతవార్త:

పార్టీ నిబందనలకు కట్టుబడి నిబద్ధతతో సిద్ధాంతాలను ఆచరణలో నిలిపిన నల్లమల్ల గిరిప్రసాద్ నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. 26వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలలే వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. గిరిప్రసాద్ నిజాంనిరంకుశత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తుపాకిపట్టి పోరాటం చేశారన్నారు. ఖమ్మంజిల్లా పార్టీకార్యదర్శిగా, శాసనసభ్యునిగా, రాష్ట్రకార్యదర్శిగా అనేక ఉన్నత పదవులను అలంకరించి ప్రజలకు సేవలందించారన్నారు. ఆయన సమాజానికి చేసిన సేవలు మరువలేనవని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న, భరత్, యశ్వంత్, నాగయ్య, శ్రీను, తదితరులున్నారు.

# డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలి

గార్ల, మే24 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని నెహ్రూ విగ్రహ పీఠాన్ని అదుపుతప్పి ఢీకొట్టిన లారీడ్రైవర్‌పై కేసునమోదుచేసి చర్యలు తీసుకోవాలని కాంగ్రేస్ మండల కమిటి బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తుకోరారు. మండల కాంగ్రేస్ పార్టి బృందం నెహ్రూసెంటర్‌లో ధ్వంసమైన



విగ్రహ దిమ్మను పరిశీలించడం జరిగిందని, అర్ధరాత్రివేళ లారిఅదుపుతప్పి ఢీకొట్టడం జరిగిందని విచారణ చేపట్టి సంబందిత వ్యక్తిపై కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, శంషాద్‌బేగం, మాళోత్ వెంకట్‌లాల్, పసుపులేటి రామారావు, ఎర్రగడ్డ శ్రీనివాస్, నవీన్, సుందర్, పల్లానర్స య్య, తదితరులున్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కెనరా బ్యాంక్ మేనేజర్‌గా సతీష్

మహబూబాబాద్ రూరల్, మే24, ప్రభాతవార్త



గతంలో మహబూబాబాద్ పట్టణంలోని కెనరా బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన బానోత్ సతీష్ ప్రమోషన్‌పై మండలంలోని అమనగల్ కెనరా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మేనేజర్ సతీష్ మాట్లాడుతూ.. రైతులు తమ పంట రుణాలను సకాలంలో చెల్లించి నూతన రుణాలు పొందాలని, బంగారం లోను అతి తక్కువ వడ్డీతో కెనరా బ్యాంకులో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇంటి నిర్మాణం, ద్విచక్రవాహనాల రుణాలు తక్కువ వడ్డీతో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇలాంటి అవకాశాన్ని రైతులు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ నివేదిక

మహబూబాబాద్ రూరల్, మే24, ప్రభాతవార్త

మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో చేపట్టిన వివిధ పనులకు సంబందించిన 14వ సామాజిక తనిఖీ ప్రజా నివేదికను ఈ నెల 25న మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అందుకు ప్రజానివేదికను సంబందించిన పూర్తి వివరాలతో సిబ్బంది హాజరుకావాలని కోరారు.

## అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

కురవి, మే24, ప్రభాతవార్త



జిల్లాలోని సీరోలు మండలం ఉప్పరగూడెం గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యులు మాలోత్ నెహ్రూనాయక్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. తన చిన్నతనంలోనే తల్లిని కోల్పోయి ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నాడన్నారు. కుల,మతాలకు అతీతంగా దేశ ప్రజలందరికి సమాన హక్కు కల్పించే విధంగా రాజ్యాంగాన్ని రచించాడని గుర్తుచేశారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు జేపి రాజు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు నూకల నరేష్‌రెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐలయ్య, జిల్లా అధ్యక్షుడు సంజీవరావు, రవీందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ తిరుపతిరెడ్డి, నాయకులు రాంలాల్, వీరన్న, ఉపేందర్, లాలునాయక్, బికు, తేజ, రాందాస్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## వేడుకకు హాజరైన హుస్సేన్‌నాయక్



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే24, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని ముడుపుగల్ గ్రామానికి చెందిన మారగాని రాజుగౌడ్ కుమార్తె పుష్పలంకరణ వేడుక కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ హాజరైయ్యాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి పార్టీకి ప్రజలు అండగా ఉండాలని, రాబోయే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లబు వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చికటి మహేష్‌గౌడ్, మండల అధ్యక్షుడు నవీన్‌నాయుడు, జహిందర్, సతీష్, శ్రీను, రంజిత్, సందీప్, నర్సింహారెడ్డి, గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, సుందర్, శ్రీను, సీతారాం, ప్రశాంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులంటే...అధికారులు కనీసం స్పందించడం లేదు

**-అలాంటప్పుడు ఈ సమావేశంలో మేమెందుకు ?**

**-మండల సర్వసభ్యసమావేశంతో అయ్యేది లేదు,పొయ్యేది లేదు**

**-మండల సభ అంటే ఒక్క అధికారికి భయం లేదని**

**మండల సభలో ప్రజాప్రతినిధుల ఆవేదన**

నెల్లికుదురు, మే 24, ప్రభాతవార్త



ప్రతి మూడు నెలలకోసారి జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశంను బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవి నవీన్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం మొదలౌతుండగానే తాము కార్యాలయానికి వెళ్తె ఏఒక్క అధికారికూడ కనీసం ప్రజాప్రతినిధులనే విషయాన్ని మరిచి నిర్లక్ష్యం వహిస్తున్నారనీ...మాకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు కనీసం కులం, ఆదాయం దృవీకరణ పత్రాలను కూడ తీపించి ఎన్నుకున్న ప్రజలకు ఇచ్చి పరిస్థితి లేదని, ఎంపిటీసిగా ఫోన్ చేస్తె తహాశీల్దార్ కార్యాలయంలో లిప్టుచేసె పరిస్థితి లేదని మండలంలోని నర్సింహులగూడెం ఎంపిటీసి వేశాల క్రిష్టయ్య సభలో తన గోడు వెళ్ళబుచ్చిన సంఘటన చోటుచేసుకోగా వేధికపైన్నే ఉన్న వైస్ ఎంపిపి జెల్ల వెంక టేష్ తహాశీల్దార్ కార్యాలయం తరుపున సమావేశానికి వచ్చిన డిప్యూటి తహాశీల్దార్‌ను ఫోన్‌లు ఎందుకు లిప్టు చేసి సమాదానం చెప్పరని నిలదీశారు. ఇకనైన ప్రజాప్రతినిధులను గుర్తించి సమాధానం ఇవ్వండని సూచించారు. అనంతరం పలుశాఖల వారిగా సమీక్షా సమావేశం నిర్వహించగా విద్యుత్, డబుల్‌బెడ్‌రూండ్ల విషయాలపై సంబందిత అధికారులపై ఆగ్రహాం వ్యక్తం చేశారు. సమావేశం పూర్తివ్వకముందే మండల సర్వసభ్యసమావేశంతో అయ్యేది లేదు, పొయ్యేది లేదని, మండల సభ అంటే ఒక్క అధికారికి భయం లేదని ఆరోపిస్తూ ప్రజాప్రతినిధులు వెళ్ళిపోతున్న పరిస్థితి దాపురించిందంటే ప్రజాప్రతినిధుల్లో ఎంత ఆవేదన ఉందో దీనిని బట్టి అర్దం చేసుకోవచ్చు. మండల సభకు రాని అధికారులపై, ప్రజాప్రతినిధులంటే నిర్లక్ష్యంగా వ్యవహిరించే అధికారుల పట్ల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుండగా, మండల సభ జరుగుతున్న తీరుపై మండల ప్రజలు ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఓ శేషాద్రీ, డిప్యుటి తహశీల్దార్, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, ఎంపిటీసిలు వేశాల క్రిష్టయ్య, వెన్నాకుల వాణిశ్రీనువాస్, కదిరే జగన్, దూడమ్మ, సుభాషిణి, మదన్‌లాల్ సర్పంచ్‌లు బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, కొమ్ము అనీల్, గాయపు జయపాల్ రెడ్డి, బీముడు, మంగ్యా, ఉబ్బని అనీల్, పరమేశ్వర్ లతోపాటు వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అన్ని రీటేల్‌షాపులే,హోల్‌సెల్ షాపు లేదు : టాస్కుఫోర్సు సిఐ క్రిష్ణ

నెల్లికుదురు, మే 24, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఉన్న మూడు బ్రాండిషాపులు రిటేల్‌షాపులేనని, మండలంలోని హోల్‌సెల్ బ్రాండి షాపు అనేది లేదని టాస్కుఫోర్సు మహాబాద్ సిఐ బి.క్రిష్ణ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని బ్రాండిషాపులను సాధరణ విధుల్లో బాగంగా తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మద్యం విక్రయాల విషయంలో కొత్తమద్యానికి ప్రభుత్వం నిర్ణయించిన కొత్త ధరకు విక్రయించాలని నిర్వాహాకులకు సూచించారు. అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, మండలంలోని మద్యం షాపుల్లో అన్ని బ్రాండ్‌లకు సంబందించిన మద్యం అందుబాటులో ఉందని, లైట్ బీర్లు ఇవ్వడం లేదని, కానీ బెల్టుషాపుల్లోకి మాత్రం అధిక ధరలకు విక్రయిస్తున్నారనే విషయంపై మాట్లాడుతూ...అట్లాంటి విషయాలు మాదృష్టికి రాలేదని, అవసరమైతే టాస్కుఫోర్సు ఆధ్వర్యంలో మరోసారి బ్రాండి షాపులపై నిఘా ఉంచి, మేమె ఎవ్వరినైన లైట్ బీర్లకు పంపించి ఇస్తారా..ఇవ్వరా ?అనే విషయాలను తనిఖీ నిర్వహిస్తామన్నారు. మద్యం సీసాలపై ధర రాసి ఉంటుందని అందులో ఏలాంటి సదేహాం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టాస్కుఫోర్సు ఎస్సైలు హరీష్, శ్రీనివాస్‌లతోపాటు ఎం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు ద్వారానే పేదలకు లబ్ధి

**ఎమ్మెల్యే రెడ్యానాయక్**

దంతాలపల్లి, మే24, ప్రభాతవార్త



గ్రామీణ నిరుపేద రైతులకు రైతుబంధు ద్వారా లబ్ధిచేకూరుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని దొనకొండ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. గతంలో రైతులు వ్యవసాయం చేయలేని పరిస్థితి ఉన్న సమయంలో రైతు సంక్షేమమే ద్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారిలో చైతన్యాన్ని నింపాడన్నారు. అలాగే గ్రామాల్లో నిటిఎద్దడి పెరుకపోయినందున మిషన్ భగీరథ పథకంతో ప్రతి ఇంటికి నీరందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అలాగే నియోజకవర్గంలో పేదలందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తద్వారా వారందరు బిఆర్ఎస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పివైస్‌చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిపి ఒలాద్రి ఉమమల్లారెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు, సోసైటి చైర్మన్ సంపెట రాము, ఆగయ్య, లింగన్న, ఎంపిడివో విజయలక్ష్మి, ఎమ్మార్వో శివాని, ఎస్సై జగదీష్, కార్యదర్శి రమేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# 100మీటర్ల రన్నింగ్‌లో గోల్డ్ మెడల్

ఇనుగుర్తి, మే 24,ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడల్లో మండలంలోని అయ్యగారిపెల్లికి చెందిన భూక్య అనీల్ 100మీటర్ల రన్నింగ్‌లో గోల్డు మెడల్ సాధించారు. గోల్డు మెడల్ సాధించడం పట్ల ఇంటర్నేషనల్ బ్యాడ్మిం టన్ రెఫరీ, జడ్పిఎచ్ఎస్ పిఈటి కొమ్ము



రాజేందర్‌తోపాటు ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ దార్ల రాంమూర్తి, అయ్యగారిపల్లి సర్పంచ్ మామిడి శోభన్‌బాబుతోపాటు పలువురు అభినం దిస్తున్నారు.

# వరిధాన్యం కేంద్రాల్లో రైతులకు తప్పని తిప్పలు

**- లారీలు రావు,భస్తాలు పోవు**

**-ధాన్యం తరలించాలని రోడ్డుపై**

**లారీలను అపుతున్న రెవిన్యూ పోలీసులు**

నర్సింహులపేట, మే 24, ప్రభాతవార్త

వరంగల్,ఖమ్మం హైవేపై వస్తున్న లారీలను బలవంతంగా ఆపి ధాన్యాన్ని తరలించేందుకు అధికారులు నానా అవస్థలు పడుతున్న సంఘటన మండలంలోని వంతడుపల స్టేజీ హైవేపై చోటుచేసుకుంది. రాష్ట్రప్రభుత్వం రైతుల మేలుకొనం దళారులను విక్రయించకుండా రైతులు పండించిన వరిధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, కొనుగోలు చేసిన దాన్యంను అనుమతించిన మిల్లులకు వరిధాన్యాన్ని పంపిస్తుంది. కానీ మిల్లుల యజమానులు దిగుమతి చేసుకోకపోవడంతో లారీ యజమానులు రవాణాకు నిరాకరిస్తున్నారు. దీనితో మిల్లులకు ఎందుకు తరలించడం లేదని రైతులు కొనుగోలు కేంద్రాల నిర్వాహాకులతో రైతులు వాగ్వివాదం చేయడంతో, నిర్వాహాకులు అధికారులకు తెలియచేయడంతో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఖమ్మం..వరంగల్ జాతీయ రహాదారిపై వచ్చిపోయ్యే లారీలను అపుతూ ధాన్యాన్ని తరలించడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్న పాలకులు పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.

**రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం**

ఐకేపి సెంటర్లో ఉండే సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరిస్తామని తహాశీల్దార్ వివేక్ తెలిపారు. లారీల సమస్యల వలన కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న దాన్యాన్ని తరలించలేకపోవుతున్నామని, త్వరగానే సమస్యను తీర్చుతామని రైతులకు భరోసా ఇచ్చారు.



# తొర్రూరు వార్త

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తొర్రూరు రూరల్, మే24, ప్రభాతవార్త



డివిజన్‌లోని ప్రజలందరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. బుధవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా అంబేద్కర్ నగర్‌లో మురికి కాల్వలను, పిచ్చిచెట్లను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అపరిశుభ్రత వాతావరణంలో వ్యాదులు ప్రబలుతాయని, ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాదులకు దూరంగా ఉండవచ్చన్నారు. ప్రతి ఒక్కరు ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్‌లను వినియోగించుకోవాలన్నారు. తమ ఇంట్లో ఉన్న పనికిరాని వస్తువులను మున్సిపాలిటి సెంటర్‌లో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ పట్టాబి జవాన్, రాజశేఖర్, సిబ్బంది ఉప్పలయ్య, నల్ల ఉప్పలయ్య, అశోక్, హరీష్, ప్రభాకర్, లక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టొద్దు : మంత్రి సత్యవతి రాథోడ్

నెల్లికుదురు, మే 24, ప్రభాతవార్త



తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టొద్దని, రైతులు పండించిన ప్రతి దాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆదైర్యపడొద్దని రాష్ట్ర గిరిజన,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నాడు. బుధవారం మండలంలోని శ్రీరామగిరిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో మంత్రి మాట్లాడి సమస్యలను గురించి తెలుసుకున్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని నిర్వహాకులకు సూచించారు. తడిసిన ధాన్యాన్నిసైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ ఖుర్షిద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన కంపెనీ నుండి నష్టపరిహారం ఇప్పించాలి

తొర్రూరు రూరల్, మే 24, ప్రభాతవార్త



మా విత్తన కంపెనీ నుండి విత్తనాలు వాడితే అధిక దిగుబది వస్తుందని చెప్పి తీరా పంట వేసాక పూత, కాత లేక నష్టపోయిన కురవి మండలం గాజ్యతండా పంచాయతీ పరిధిలోని టేకుల తండాకు చెందిన మిరప రైతు ధరంసోత్ చందులాల్ డివిజన్‌కేంద్రంలోని జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఇంచార్జ్ వింజమూరి సుధాకర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత రైతు మాట్లాడుతూ.. శ్రీలక్ష్మి ఫెస్టిసైడ్స్ సంస్థకు చెందిన మిరప విత్తనాలు కొనుగోలు చేసి మూడు ఏకరాలలో మిరప పంట వేశానని దిగుబడి బాగా రావాలని రూ.5లక్షల మేర పెట్టుబడి పెట్టానని వారి మాటలు నమ్మి ఆర్ధికంగా నష్టపోయానని పెర్కొన్నారు. మోసపూరిత ఆశ చూపి నకిలీ విత్తనాలు అంటగట్టిన కంపెనీపై చర్యలు తీసుకొని నష్టపరిహారం కింద రూ.25లక్షలు అందించాలని కోరారు. మిరప పంట కంపెనీకి నోటీసులు పంపి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని డిసిఐసి ఇంచార్జ్ సుధాకర్ రైతుకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఐసి డైరెక్టర్ షేక్ జాని తదితరులు ఉన్నారు.

# మహిళా ఉద్యోగిపై ఆగంతకుడి దాడి

గూడూరు, మే 24, ప్రభాతవార్త

ద్విచక్రవాహనంపై వెళుతున్న ఓ మహిళా ఉదో ్యగిని ఓ ఆగంతకుడు ఆమె వెనుకనే ద్విచక్రవాహనంపై వెంటాడి మార్గమధ్యంలో దాడికి పాల్పడిన సంఘటన మండలంలోని అయోధ్యాపురం సమీపంలోని బోడగుట్ట వద్ద బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గూడూరు సిహెచ్‌సిలో స్టాఫ్ నర్స్‌గా పని చేస్తున్న ప్రభావతి అనే మహిళా ఉద్యోగి ప్రతి నిత్యం నెక్కొండ నుండి ద్విచక్రవాహనంపై విధులకు హాజరవుతుంది. ఇదే క్రమంలో బుధవారం కూడా తన విధులు ముగించుకొని తన ది ్వచక్రవాహనంపై నెక్కొండకు వెళుతుండగా అయోధ్యాపురం దాటిన తర్వాత బోడగుట్ట సమీపంలో వెనకనుండి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఓ ఆగంతకుడు ఒక్కసారిగా ఆమెపై దాడికి పాల్పడ్డాడు. ఈ హఠాత ్ప పరిణామంతో



ద్విచక్ర వాహనంపై నుండి కింద పడిపోయిన ప్రభావతిపై సదరు ఆగంతకుడు దాడి చేసే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. ఆ సమయంలో హెల్మెట్ ధరించి ఉన్న ప్రభావతి ఆగంతకుడితో పెనుగులాడి అతని బారినుండి తప్పించుకునే ప్రయ త ్నం చేస్తు ్తండగానే అదే మార్గంలో మరో ఇద్దరితో కలిసి ద్విచక్ర వాహనంపై వస్తున్న గుండెంగ ప్రాంతానికి చెందిన ఎంపిపి బంధువు దేవేందర్ ఈ దృశ్యం చూసి ఆగి ఆగంతకుడిని ప్రశ్నించే ప్రయత్నం చేసాడు. దీంతో ఆగంతకుడు తన ద్విచక్రవాహనంపై అక్కడి నుండి పారిపోయాడని, అతనిని వెంబడించే ప్రయత్నం చేసినా కొంతదూరం వెళ్లిన తర్వాత అతని ఆచూకి కనిపించలేదని దేవేందర్ తెలిపాడు. ఈ లోగా ఈ హఠాత్‌పరిణామం నుండి తేరుకున్న సదరు మహిళా ఉద్యోగి వెంటనే ఆసుపత్రి సిబ్బందికి ఫోన్ ద్వారా సమాచారం అందించగా దేవేందర్ పోలీసులకు విశయం తెలిపాడు. దీంతో పోలీసులు, ఆసుపత్రి సిబ్బంది సంఘటనా స్థలం వద్దకు వెళ్లి భాధితురాలితో మాట్లాడారు. ఆమె మౌఖిక ఫిర్యాదు మేరకు పోలీసులు వెంటనే రంగంలోకి దిగి సిసి కెమెరాల ఆధారంగా ఆగంతకుడిని గుర్తించే పనికి ఉపక్రమించారు. అయితే ఆగంతకుడు చైన్ స్నాచరా లేక కావాలని దాడికి పాల్పడే ప్రయత్నం చేసాడా అన్న కోణాల్లో ఆరా తీస్తున్నట్లు ఎస్ఐ దిలీప్ తెలిపారు.

# అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రీస్కూల్ డే

గూడూరు, మే 24, ప్రభాతవార్త

గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గూడూరు సెక్టార్‌లో గల ఏపూరుశివనాయక్ తండా, చంద్రుగూడెం, తోటదస్రుతండా అంగన్ వాడీ కేంద్రాల్లో బుధవారం ప్రీస్కూల్ డే నిర్వహించారు. ఈ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను అందించిన చిన్నారులను ప్రాథమిక పాఠ శాలల్లో చేరే ్ందుకు వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా అవగాహన కలిగించారు. పిల్లలకు చెందిన ప్రీస్కూల్ సర్టిఫికెట్లు, అసెస్‌మెంటు కార్డులను వారి తల్లిదండ్రులకు అందజేసారు. అదే విధంగా అత్యంత పోషక విలువలు కలిగి ఉన్న సిరి ధాన్యాల ప్రాధాన్యత గురించి, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ నివారణ గురించి కూడా పిల్లల తల్లిదండ్రులకు, అంగన్‌వాడీ కేంద్రాల లబ్ది దారులకు వివరించారు. పండుగ వాతా వరణం



మధ్య ప్రీస్కూల్ డేలు నిర్వహించగా ఈ కార్యక్రమాల్లో జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి, సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ, సూపర్‌వైజర్ కళావతి, సంబంధిత అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండాను ఎగురవేస్తాం

**జిల్లా ఇంచార్జీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

ములుగు, మే 24, ప్రభాతవార్త :

రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని బిజెపి ములుగు జిల్లా ఇంచార్జ్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ములుగు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం జిల్లా కార్యవర్గ మరియు జన సంపర్క్ అభియాన్ కార్యక్రమ సమావేశం ఏర్పాటు చేయగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేని నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో భారతదేశ ఖ్యాతి ప్రపంచ దేశాలకు వ్యాప్తిచెందిందని, ఏ దేశం పోయిన అక్కడి వారు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. డెబ్బై సంవత్సరాల తరువాత మోడీ పాలనలో భారతదేశం శక్తివంతమైన దేశంగా రూపొందిందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను బూత్ లెవల్ నుండి ప్రజలకు



వివరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, గాజుల కృష్ణ గౌడ్, ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పోదెం రవీందర్, కర్రా సాంబశివరెడ్డి, శీలమంతులు రవీంద్రచారి, జిల్లా అధికార ప్రతినిధి దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, వనబంధు రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్, దొంతిరెడ్డి రవిరెడ్డి, చల్లూరి మహేందర్, జాడీ రామరాజు, దొంతిరెడ్డి రాకేశ్ రెడ్డి, ములుగు కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు జినుకల కృష్టాకర్, యువమోర్చ జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు రాయకంటి పరమేశ్వర్, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షులు చంద జ్యోతి, మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు యాకూబ్ పాషా, కారుపోతుల యాదగిరి, మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేశ్ యాదవ్, భూక్య జవహర్ లాల్, గుండెపల్లి సత్యం, కందుల రాం కిషోర్, మద్దినేని తేజ రాజు, వాసం మనీందర్, మల్లెల రాంబాబు, పోరిక ఉత్తం కుమార్ నాయక్, పాకనాటి వెంకట రెడ్డి, కొంత్త సుధాకర్ రెడ్డి, మేర్గు సత్యనారాయణ, జంగా మేకల రమేష్, హన్మంతు రెడ్డి, దంతనపల్లి నరేందర్, గుమ్మడపలిల లక్ష్మణ్, అంతిరెడ్డి రమాదేవి, గుమ్మడెల్లి స్వాతి, గద్దల హరిబాబు, వావిలాల జనార్ధన్, వినుకోలు చక్రి, సాగి సీతారామ రాజు, ఎర్రంగాని వీరన్ కుమార్, రవీందర్, తోటకూరి మధు, దాట్ల కిరణ్, కర్నే సంపత్, గద్దల ప్రణయ్, బెల్లంకొండ వినోద్, జాటోత్ ధరంసింగ్, కారుపోతుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కెసిఆర్ ప్రభుత్వం కృషి

నర్సంపేట, మే 24, ప్రభాతవార్త

రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం మహిళా సంక్షేమం, రక్షణ కొరకు కృషి చేస్తున్నదని నర్సంపేట ఎమ్మెలే ్య పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. కళ్యాణక్ష్మి చెక్కుల పంపిణి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళలకు ప్రతే ్యక రక్షణతో పాటు హక్కులను, గౌరవాన్ని పొందిన నాడే సమసమాజం అభివృద్ధి చెందుతుందన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. దేశంలో ఏ రా ష్ట్రంలో లేని విధంగా మహిళల కొరకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా 74 మంది మహిళలకు రూ.74.08 లక్షల విలువైన కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో



ఆర్డీఓ, మున్సిపల్ చైర్మన్, తహసిల్దార్లు, ఎంపిడిఓలు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, కైన్సిలర్లు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షుడిని కలిసిన ఎంపిపి

గంగారం, మే 24, ప్రభాతవార్త



ఇటీవల నూతనంగా నియామకమైన ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌పటేల్‌ను గంగారం ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు, జెడీ ్పటీసి ఈసం రమసురేష్‌లతో పాటు పలువురు ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. డిసిసి అధ్యక్షుడిని కలిసిన వారిలో గంగారం వైస్‌ఎంపిపి ముడిగ వీరభద్రపోతయ్య, పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఉన్నారు.

# ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వివాహిత మృతి

గూడూరు, మే 24, ప్రభాతవార్త



మండలంలోని పడమటితండాలో వారం రోజుల క్రితం ఎలుకలమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన తేజావత్ పావని (20) ఎంజిఎంలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు గూడూరు ఎస్ఐ దిలీప్ తెలిపారు. వరంగల్ జిల్లా మహేశ్వరం గ్రామానికి చెందిన భూక్య వీరేందర్ కూతురు పావనిని 2019లో పడమటితండాకు చెందిన తేజావత్ సుమన్‌కు ఇచ్చి వివాహం జరిపించాడు. కాగా వారం రోజుల క్రితం తన అత్తతో గొడవ పడ్డ పావని క్షణికావేశంతో ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని, వెంటనే ఆమెను అత్త, భర్త చికిత్సకై వరంగల్ ఎంజిఎంకు తరలించారని, అక్కడ ఆమె చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిందని ఎస్ఐ తెలిపారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# అతి చేస్తే ఆటోలు సీజ్ చేస్తాం



గూడూరు, మే 24, ప్రభాతవార్త

పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకొని అతి చేస్తే ఆటోలను సీజ్ చేస్తామని గూడూరు సెకండ్ ఎస్ఐ దిలీప్ హెచ ్చరించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని నెక్కొండ రోడ్డు ఆటోల అడ్డా వద్ద బుధవారం సాయంత్రం ఆటో డ్రైవర్లకు ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు. రూట్ పెట్రోలింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీ జరుపుతున్న సమయంలో ఆటో అడ్డా వద్ద ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేసారు. ఆడ్డదిడ్డంగా ప్రయాణీకులను ఎక్కించుకొని, డ్రైవర్ పక్కన అటు ఇటు ప్రయాణీకులను కూరో ్చబెట్టుకొని ఆటోలు నడిపితే చర్యలు తప్పవన్నారు. క్రమశిక్షణారాహిత్యంగా వ్యవహరించే ఆటోవాలాల ఆటోలు సీజ్ చేసి స్టేషన్‌కు తరలిస్తామన్నారు. ఆటోలను ఒక క్రమపద్ధతిలో రోడ్లపై పెట్టుకోవాలన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ తమ ఆటోలకు సంబంధించిన పత్రాలన్నీ దగ్గర ఉంచుకోవాలని, తనిఖీ సమయంలో వాటిని చూపకుంటే జరిమానాలు విధించడంతో పాటు చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అక్కడే రోడ్డు పై కొన్ని వాహనాలను తనిఖీ చేసారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణదారులతో మాట్లాడిన ఎస్ఐ దుకాణాలకు వచే ్చ వినియోగదారులు తమ వాహనాలను రోడ్డుపై అడ్డదిడ్డంగా నిలపకుండా చూసుకోవాలని సూచించారు. కొన్ని విత్తన దుకాణాల్లో విత్తనాల స్టాకును పరిశీలించి దుకాణదారులకు పలు సూచనలు చేసారు.

# రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా చూడాలి

## ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



**ములుగు, మే 24, ప్రభాతవార్త :** రైస్ మిల్లుల వద్ద ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మ ంత్రి గంగుల కమలాకర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యంను ప్రణాళికాబద్ధంగా కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు తప్పనిసరిగా ధాన్యం పంపాలన్నారు. రైస్ మిల్లుల వద్ద స్థలం సమస్య ఉంటే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వై.వి గణేష్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, డిఎం సివిల్ సప్లై రాములు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం పుస్తకం ఆవిష్కరణ...

తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ్యచిత్రం పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య బుధవారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోటి పరీక్షలు రాసే విద్యార్థులకు, నిరుద్యోగ యువతీ యువకులకు, సామాజిక వేత్తలకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. 311 పేజీలు ఉన్న ఈ పుస్తకం అవసరమున్న వారు ముఖ్య ప్రణాళిక అధికారి (సిపిఓ) కార్యాలయంలో రూ. 150 లు చెల్లించి పొందవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఓ ఎం. ప్రకాశ్, డీపీఆరో ్వ ఎండీ. రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జిల్లాలో రైతులు పండించిన పంటలను ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని, రైస్‌మిల్లర్లకు అలాట్ చేసిన ధాన్యాన్ని తప్పనిసరిగా దించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధజత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి మంత్రి గంగుల కమలాకర్, పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, పౌరసరఫరాల శాఖ కమిషనర్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం విపరీతంగా పెరిగిందని, ధాన్యం దిగుబడి బాగా పెరిగిందని, రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యంకనుగోలు అంశంలో జిల్లా కలెక్టర్లు, అధికారులు తీసుకున్న చర్యల కారణంగా గత సంవత్సరం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని, అయినప్పటికీ తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. అనంతరం కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ రైస్‌మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్యరాకుండా అలాట్ చేసిన రైస్‌మిల్లులు తప్పనిసరిగా ధాననయం దిగుమతి చేసుకునేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షిస్తున్నామని, రైస్ మిల్లుల వద్ద స్థలసమస్య ఉంటే ప్రత్యామ్నాయ స్థలాల ఎంపిక చేపడుతామని, ప్రస్తుతానికి రైస్‌మిల్లుల వద్ద అందుబాటులో ఉన్న స్థలంలో ధాన్యం దిగుబి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వీడియోకాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ శివలింగయ్య సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులను తప్పనిసరిగా ధాన్యం పంపాలని, రైస్ మిల్లులలో ఉన్న స్థలంలో ధాన్యం దిగుబడి చేసుకోవాలని, ధాన్య కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ఆగకుండా ప్రతిరోజు జరిగే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, జిల్లాలో ఇపనపటివరకు ఒకలక్ష ఐదువేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, ఇంకా 40వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాక అధికారి ఎం.రోజారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జి.రాంరెడ్డి, జిల్లా సహకార అధికారి కిరణ్‌కుమార్, అధికారి నాగేశ్వర శర్మ, డీఎం సివిల్ సప్లయ్ సంధ్యారాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ క్రీధలకు ఎంపికైన శ్రీవేక్ ధనుష్ సిద్ధార్ధ





**గార్ల, మే24 ప్రభాతవార్త:** గార్ల బాస్కెట్‌బాల్ క్లబ్ విబాగం నుండి జీవంచిపల్లికి చెందిన ఉప్పరి శ్రీవేక్ సిద్ధార్థ, ధనుష్‌సిద్ధార్థ అండర్ 16విభాగంలో రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ క్రీధలకు ఎంపికైనట్లు బాస్కెట్ బాల్‌క్లబ్ బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈనెల25 గురువారం సూర్యపేటలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ క్రీధలలో వారు పాల్గొని పోటిపడనున్నారని తెలిపారు. గార్లబాస్కెట్ బాల్ క్రీఢాక్లబ్ నుండి రాష్ట్రస్థాయిలో ఇద్దరు క్రీఢాకారులు ఎంపికకావడం పట్ల ఎస్సై బాణోత్ వెంకన్న, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, గార్లలో పనిచేసిన మాజీ పిఈటి రామన్నసార్, బాస్కెట్ బాల్ క్లబ్ సెక్రటరీ సీనియర్ బాస్కెట్‌బాల్ క్రీఢాకారులు సూత్రపు జయశంకర్, కత్తుల ప్రశాంత్, బూర్ల చంద్రశేఖర్, గిన్నారపు శేఖర్, రెడ్డిమల్ల ఉమేష్, అలవాల పవన్‌కుమార్, తోడేటి రాము, తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# జర్నలిస్టుల ఇంటి స్థలాలను త్వరలో అందజేస్తా

## మంత్రి సత్యవతిరాథోడ్



**మహబూబాబాద్, మే24, ప్రభాతవార్త:** జర్నలిస్టులందరికి ఇంటి స్థలాలను త్వరలో అందజేస్తామని రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఐడిఓసి భవనంలో సీనియర్ జర్నలిస్టు మంత్రికి, కలెక్టర్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేసి జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని, తెలంగాణ ఏర్పాటు నుండి జర్నలిస్టుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, రాష్ట్ర సాధనలో ముందుండి ఉద్యమంలో పాల్గొని తమ కలంతో ప్రజలను చైతన్య పరుచడంలో ముఖ్యపాత్ర పోషించామని వివరించారు. మంత్రి మాట్లాడుతూ.. ఇండ్ల స్థలాల సమస్యను క్యాబినెట్‌లో ఆమోదింపచేసి త్వరలో ప్రభుత్వ జీవోతో స్థలాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐజెయు డబ్ల్యూహెచ్ 143 యూనియన్ జిల్లా కార్యదర్శి మద్దినేని గుట్టయ్య, బిక్షం, ఐజెయు జిల్లా కోశాధికారి గాడిపెల్లి శ్రీహరి, జర్నలిస్టులు శేఖర్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, అశోక్, మహేష్, గౌస్, నవీన్, బిక్షమయ్య, రమేష్, మధు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికైన గోవిందరావుపేట జట్టు

## ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** సీఎం కప్ జిల్లా స్థాయి ఆటల పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన గోవిందరావుపేట మండల జట్టు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ములుగు జిల్లా సీఎం కప్ వాలీబాల్ క్రీడాంశంలో మండల జట్టు అద్భుతంగా ఆటలు ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి సీఎం కప్ వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికైందని, ఇది మండలానికి గర్వకారణమని అన్నారు. మంగళవారం కబడ్డీ క్రీడాంశంలోనూ బుధవారం వాలీబాల్ క్రీడాలోను జట్టు అద్భుతంగా రాణించి మండల ప్రతిష్టను రాష్ట్రస్థాయిలో ఇనుమండిపంజేశారని, క్రీడారులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు సీఎం కప్ వల్ల వారి ప్రతిభను రుజువు చేసుకునే అవకాశం లభించిందని, వచ్చిన అవకాశాన్ని గ్రామీణ యువత క్రీడాంశాలలో సద్వినియోగం చేసుకొని గ్రామానికి మండలానికి, జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలను తెచ్చిపెట్టారని అన్నారు. చీఫ్ మినిస్టర్ కప్ 2023 రాష్ట్రస్థాయిలో కూడా మన మండల జట్టు ప్రథమ స్థానంలో నిలిచి కప్ తీసుకురావాలని మనమందరం ఆశిద్దాం అని అన్నారు. క్రీడాకారులు కూడా తమను ఎంతగానో ప్రోత్సహించిన ఎంపీపీ శ్రీనివాసరెడ్డికి, వ్యాయామ ఉపాధ్యాయులకు కోచులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు క్రీడా వ్యా యామ ఉపాధ్యాయలు,పలువురు,అధికారులు,ప్రజాప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా క్రీడల్లో భూక్య అనిల్‌కు గోల్డ్‌మెడల్



**కేసముద్రం, మే 24, ప్రభాతవార్త** సిఎం కప్ టోర్నీ జిల్లా స్థాయి క్రీడోత్సవాల్లో ఇనుగుర్తి మండలం అయ్యగారుపల్లి గ్రామానికి చెందిన భూక్య అనిల్ 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమస్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్ సాధించాడు. ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న అనిల్ గతంలో యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో పాల్గొని గెలుపొందాడు. ఇదిలా ఉండగా జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభను ప్రదర్శించిన అనిల్‌ను ఇంటర్నేషనల్ బ్యాట్‌మింటన్ రెఫరీ కొమ్ము రాజేందర్, ఇనుగుర్తి సర్పంచ్ దార్ల రామ్మూర్తి, అయ్యగారిపల్లి సర్పంచ్ మామిడి శోభన్‌బాబు అభినందించారు.